

# లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేయాలి

**మేయర్ సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి పై సమీక్ష**

వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త : ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్‌లో భాగంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్‌లో ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత పురోగతిపై టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

2లో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 11, సెప్టెంబర్ 2025 16 పేజీలు




# ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు

**విడతల వారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం**

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీ**

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత**

వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త : ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని... విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు.

2లో




2లో

**ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి**

# ఐలమ్మ స్ఫూర్తితో గళమెత్తిన ఓబిసి మహిళ లోకం

**హోరెత్తిన మహిళ నినాదాలు....**

**ఓబీసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీసీ మహిళా చైతన్య సదస్సు..**

**ముఖ్యఅతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్..**

**పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు, విద్యార్థినులు, వివిధ రాజకీయ పక్షాల మహిళా నేతలు, మహిళా ప్రజాప్రతినిధుల, సామాజిక కార్యకర్తలు..**

**మహిళలతో సందడిగా మారిన హరిత కాకతీయ ప్రాంగణం..**

**ఆటపాటలతో ఐలమ్మ పోరాట పటిమను గుర్తుచేసిన కళాకారులు..**

హన్మకొండ బ్యూరో.ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళ చైతన్య దీప్తి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వరంగల్ నగరంలోని హనుమకొండ హరిత కాకతీయ ప్రాంగణం మహిళల చైతన్య నినాదాలతో మార్మోగింది. బుధవారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఓబీసీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతి సభకు మహిళలు, విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవడంతో ప్రాంగణం సాయుధ పోరాట నినాదాలతో హోరెత్తింది. భారీ ఎత్తున జరిగిన మహిళా చైతన్య సదస్సుకు మాజీ కూడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

# వరంగల్‌లో రినోవా బన్ను క్యాన్సర్ వైద్య సేవలు..



**ఒకే చోట నిపుణులైన వైద్య బృందం, అత్యాధునిక వైద్య సదుపాయాలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ వరంగల్, ఎమ్మెల్యే, నాయిని రాజేందర్ రెడ్డి**

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : ఉమ్మడి వరంగల్ ప్రజలకు క్యాన్సర్ సంబంధిత అత్యుత్తమ వైద్య చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. రెనోవా బన్ను హాస్పిటల్స్‌ను రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ప్రారంభించింది. ములుగు 'ఎక్స్' రోడ్, హన్మకొండలో ఈ కొత్త హాస్పిటల్ ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారితో పాటు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ గోదా, తదితర ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు.

2లో

# వరంగల్‌లో రినోవా బన్ను క్యాన్సర్ వైద్య సేవలు..

## ఒకే చోట నిపుణులైన వైద్య బృందం, అత్యాధునిక వైద్య సదుపాయాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ వరంగల్, ఎమ్మెల్యే, నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :**

ఉమ్మడి వరంగల్ ప్రజలకు క్యాన్సర్ సంబంధిత అత్యుత్తమ వైద్య చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. రెనోవా బన్ను హాస్పిటల్స్ ను రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ప్రారంభించింది. ములుగు 'ఎక్స్' రోడ్, హన్మకొండ,!!లో ఈ కొత్త హాస్పిటల్ ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారితో పాటు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ గోదా, తదితర ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ పెద్దిరెడ్డి ఫౌండర్ సీఈఓ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారితో పాటు డాక్టర్ వీరమల్ల చరణ్ జిత్ రెడ్డి, ఫౌండర్ చైర్మన్, బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ, డా. రాజేష్ బొల్లం, మెడికల్ హెమటో ఆంకాలజిస్ట్, డైరెక్టర్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, ఇతర వైద్య నిపుణులు, సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయిని రాజేందర్ రెడ్డి క్యాన్సర్ వ్యాధి వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, రెనోవా బన్ను హాస్పిటల్స్ ద్వారా తెలంగాణ లో రెండవ పెద్ద నగరమైన వరంగల్ ప్రాంతంలో సామాన్యులకు అత్యాధునిక, సమగ్రమైన క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి రావడం, హన్మకొండ నియోజక వర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు రెనోవా బన్ను హాస్పిటల్స్ యాజమాన్యానికి అభినందనీయమన్నారు. క్యాన్సర్ చికిత్సలో ఎంతో అనుభవం గడించిన వైద్యులు మరియు యాజమాన్య సభ్యులు కలసి కొత్తగా ప్రారంభించిన రెనోవా బన్ను హాస్పిటల్స్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలను అందించడంలో ముందజలో ఉంటుందని ప్రేమతో, ఆప్యాయతతో, లాభాపేక్ష ఎక్కువగా లేకుండా, సరైన నైతికతో నిర్వహిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి రొమ్ము క్యాన్సర్ పైన అవగాహనా కలిపించటం కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని అంతేకాకుండా ఆరోగ్య శ్రీ సేవల ద్వారా వరంగల్ పేద ప్రజలకి మెరుగైన వైద్య సేవలను అందించాలని రెనోవా యాజమాన్యనికి తెలిపారు. అనంతరం రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్ సీఈఓ శ్రీ శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో రెండవ పెద్ద నగరమైన వరంగల్ ప్రాంతంలో మొట్ట మొదటి సమగ్రమైన క్యాన్సర్ హాస్పిటల్‌గా రెనోవా బన్ను హాస్పిటల్స్ నిలుస్తుందని తెలిపారు. కేవలం వరంగల్ నగర వాసులకే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల వారికి కూడా ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. గతంలో నాణ్యమైన క్యాన్సర్ చికిత్సకు హైదరాబాద్ కు వెళ్లాల్సి వచ్చేదని అయితే ప్రస్తుతం వారి ముంగిట్లో నే ప్రపంచ స్థాయి చికిత్స అందించడానికి రెనోవా బన్ను హాస్పిటల్స్ వారు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. అంతే కాకుండా క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక సదుపాయాలైన హాలయోన్ ఇమేజ్ గైడడ్ రేడియేషన్ మెషిన్ మరియు పిఈటీ స్కాన్ వంటి అంతర్జాతీయ స్థాయి చికిత్సా సదుపాయాలు వరంగల్ ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చాయని, వాటితో పాటు అత్యాధునిక లాబొరేటరీ మరియు రేడియాలజీ ఇమేజింగ్ విభాగాలు కలిగి సమగ్రమైన క్యాన్సర్ చికిత్సను అందించడానికి వీలుగా ఒకే చోట సర్జికల్, మెడికల్ మరియు రేడియేషన్ ఆంకాలజీ విభాగాలు ఉంటాయని తెలిపారు. అంతేకాక త్వరలో ఢిల్లీ, అలహాబాద్, ప్రయాగరాజ్ మరియు భువనేశ్వర్‌లలో కూడా రెనోవా గ్రూప్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. భారతదేశం అంతటా అన్ని రాష్ట్రాల్లోని ప్రముఖ నగరాల్లో రెనోవా సేవలు సేవలు విస్తరించనున్నట్లు గా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. అలేటి రవీందర్ రెడ్డి, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా. వినోద్ కుమార్ దుస్సా, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, డా. వై. విష్ణు వర్ధన్ రెడ్డి, చీఫ్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా. ఎ. నిఖిల్ కుమార్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా. కె. శివ కుమార్, హెమటో ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా. తరుణ్ రెడ్డి బాణాల, సర్జికల్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా. కిరణ్ బార్లా, కన్సల్టెంట్ రేడియాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా. ఇండీవర్ కిరణ్, మెడికల్ డైరెక్టర్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, జనార్ధన్, రెనోవా గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, రవీంద్రనాథ్ గరగ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా. జి. ప్రియాంక, సెంటర్ హెడ్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, తో పాటు పలువురు వైద్యులు, ఇతరులు పాల్గొన్నారు.



# ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్లువిడతల వారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీ

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేత



**వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త :** ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని... విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకం గా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారన్నారు. అటువంటి పేద వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం ముందుకు తీసుకెళుతున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

# లబ్ధిదారులకు ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ అందజేయాలి

## నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి పై సమీక్ష....

**వరంగల్ జిల్లా బ్యూరో, 10 సెప్టెంబర్ , ప్రభాత వార్త :** ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్ లో భాగం గా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్ లో ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత పురోగతిపై టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ నగర వ్యాప్తం గా 31 వేల దరఖాస్తులు స్వీకరించగా అందులో 50 శాతం దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, ఇంకా మిగిలియున్న దరఖాస్తులు పరిష్కరించి ప్రొసీడింగ్స్ అందజేయాల్సి ఉందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు కనీసం క్షేత్ర స్థాయిలో 10 దరకాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. దరకాస్తుదారునికి టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యక్తిగతం గా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి క్షేత్ర



స్థాయి లో సంబంధిత ప్లాట్ ను శుభ్రం గా చేసి పెట్టుకునేలా వారికి ఫోన్ ద్వారా ముందస్తుగా తెలియజేసి అనంతరం అధికారులు పరిశీలన చేసి ప్రొసీడింగ్స్ అందజేసేలా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య, ఏ సి పి లు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, టి పి ఎస్ లు, టి పి బిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో గళమెత్తిన ఓబిసి మహిళ లోకం

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

హోరెత్తిన మహిళ నినాదాలు....
ఓబీసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీసీ మహిళా చైతన్య సదస్సు..
ముఖ్యఅతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్....
పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు, విద్యార్థినులు, వివిధ రాజకీయ పక్షాల మహిళా నేతలు, మహిళా ప్రజాప్రతినిధుల, సామాజిక కార్యకర్తలు..
మహిళలతో సందడిగా మారిన హరిత కాకతీయ ప్రాంగణం..
ఆటపాటలతో చాకలి ఐలమ్మ పోరాట పటిమను గుర్తుచేసిన కళాకారులు..
చాకలి ఐలమ్మ జీవిత చరిత్రపై ఉపన్యాసిచ్చిన మహిళలు..
ఐలమ్మ స్ఫూర్తితో గళమెత్తిన ఓబిసి మహిళ లోకం..

**హన్మకొండ బ్యూరో. ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళ చైతన్య దీప్తి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వరంగల్ నగరంలోని హనుమకొండ హరిత కాకతీయ ప్రాంగణం మహిళల చైతన్య నినాదాలతో మార్మోగింది. బుధవారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో ఓబీసీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతి సభకు మహిళలు, విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవడంతో ప్రాంగణం సాయుధ పోరాట నినాదాలతో హోరెత్తింది. భారీ ఎత్తున జరిగిన మహిళా చైతన్య సదస్సుకు మాజీ కూడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సదస్సుకు ఓబీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ టి. విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్. గడ్డం భాస్కర్ మరో అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ మహిళ చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా మేధావులు, ఉద్యోగులు, అధ్యాపకులు, సామాజిక ఉద్యమకారులతో కలిసి ఓబీసీ ఏర్పాటు చేశామన్నారు...భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ పోరాటం చేసిందనీ గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ చరిత్ర రాబోయే తరాలకు తెలియాలి, వీర వనితల చరిత్రను గుండెల్లో పెట్టుకోవాలన్నారు..చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి యువత, మహిళలు ఉద్యోగాల కోసం పోరాటం చేయాలి, మలిదశ తెలంగాణ పోరాటంలో త్యాగాలు చేసిన 1200 మందిలో 80 శాతం మంది బీసీలేనన్నారు... అయినా ప్రభుత్వ పాలసీల్లో బీసీలం ఉండటం లేదు..బీసీల్లో రాజకీయ చైతన్యం పెరగాలనీ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో సగం సీట్లు బీసీలకు వచ్చేలా పోరాడాలి. .రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ బిల్లు ప్రకారం పెరిగే సీట్లతో 153 స్థానాల్లో 51 మంది మహిళలు ఉండబోతున్నారన్నారు. 51 మందిలో 26 సీట్లు బీసీ మహిళలు సాధించేలా కొట్లాడాలని మహిళలకు చెప్పారు..ప్రభుత్వం స్కాలర్ షిప్స్ ఇవ్వక బీసీ విద్యార్థులు నష్టపోతున్నారు.. స్కాలర్ షిప్స్, ఉద్యోగాలు, ఎమ్మెల్యే సీట్లు సాధించేలా మహిళల్లో చైతన్యం రావాలనీ మాజీ కూడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు..ఈ కార్యక్ర ౦మంలో కార్పొరేటర్లు చీకటి శారద, బైరి లక్ష్మి, రావుల కోమల, విజయశ్రీ, దాసోజు లలిత, డాక్టర్ నాగవాణి, డాక్టర్ రమ, అరుణ, లక్ష్మి, ఓబీసీ నాయకులు అరవింద్ స్వామి, ఎమ్ఎన్ మూర్తి, వేణుమాధవ్, సరిత, మోనిక, భవాని, సరస్వతి, పద్మజ, ప్రవళిక, శ్రావణి, షైన్, పల్లవి, శ్రీలత, విద్యార్థినిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు సంఘటితమై ఉద్యమించాలి

### - మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*

కార్మిక వీరుల రక్తంలోనుండి పుట్టిన ఎర్రజెండా తెలంగాణలో నైజాం రాచరిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచి రైతాంగ సాయుధ పోరాటం పోరాడి గెలిచిందని మాజీ ఎమ్మెల్యే, ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్. రాజారెడ్డి అన్నారు. బుధవారం జనగామలోని సిపిఐ జిల్లా



కార్యాలయంలో హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు యాకూబు అధ్యక్షతన జరిగిన జనగామ జిల్లా ఆల్ హమాలి యూనియన్స్ ఫెడరేషన్ సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితమై ఉద్యమించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 27న నిజామాబాద్‌లో జరుగు మార్కెట్ హమాలీ, స్వీపర్స్, దడువై కార్మికుల రాష్ట్ర మహాసభకు జనగామ నుంచి తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సొప్పరి సోమయ్య, మాలోతు సీతారాంనాయక్, జిల్లా హమాలీ యూనియన్స్ నాయకులు కేమిడి మల్లయ్య, రావుల సదానందం, మోటె శ్రీశైలం, సుద్దాల యాదగిరి, దయ నగేష్, గుండెల్లి రాజు, మరి కుక్కలసాయిలు, కిష్టయ్య, జిల్లా నాయకులు జక్కుల ఐలయ్య, సుదర్శన్, శ్రీనివాస్, గోల్కొండ రవి, సతీష్‌కుమార్, తోట సుశీల, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్వర్యంలో బుధవారం చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ నిజాంపాలనకు వ్యతిరేకంగా, దున్నేవారిదే భూమి అని పోరాడిన గొప్పవనిత అని, విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐక్యతను



చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మినలాపురం జలేందర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు అరెళ్ల భాస్కర్, బచ్చన్నపేట రజక సంఘం అధ్యక్షులు దేవరకొండ వెంకటేష్, పోచంపల్లి సిద్దులు, రజక సంఘ నాయకులు వెంకటేష్, బాలరాము, శ్రీను మధు, నాగరాజు, క్రాంతి, సిద్దులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం వెళ్తూ ప్రమాదబారిన పడిన రైతు

*మరిపెడ, ఆగస్టు10, (ప్రభాతవార్త):*

యూరియా కోసం వెళ్తూ రైతు ప్రమాదానికి సంఘటనా బుధవారం



మరిపెడ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఉల్లేపల్లి గ్రామపంచాయతీ శివారు బొడతండాకు చెందిన బొడ నర్సింగ్ ఉదయం 5గంటలకు ఉల్లేపల్లిలో యూరియా టోకెన్లు ఇస్తున్నారని సమాచారం తెలుసుకొని వెళ్తున్న క్రమంలో పురుషోత్తమాయగూడెం వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు 108ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వైద్యులు పర్యవేక్షణ చేయాలి

*గార్ల, సెప్టెంబర్10, (ప్రభాతవార్త):*

ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యులు పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. బుధవారం గార్ల మండలంలోని ముల్కనూరు పిహెచ్‌సి, గార్ల-2 సబ్‌సెంటర్, మద్దివంచలోని సబ్‌సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా డెంగ్యూ, మలేరియా వైరల్ ఫీవర్, వాంతులు, విరేచనాలు వంటి ప్రబలే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలన్నారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీల ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు చేయాలన్నారు. కుక్కకాటు, పాముకాటు, తేలుకాటుకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.



## నేటి బాలికలకు స్వీయ రక్షణకు కరాటే మార్షల్ ఆర్ట్స్ అవసరం

*సెప్టెంబర్ 10 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)*

కాజీపేట్ ఫాతిమానగర్ దర్గా, చెందిన బద్రి ప్రసాద్, నాగమణి దంపతుల లా కుమార్తె డి.శ్రావ్య శ్రీ ,ఏడవ తరగతి చదువుతుంది. అతి చిన్న వయసులోనే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సీనియర్ కరాటే మాస్టర్ ఐ.రామ్మోహన్ రెడ్డి వద్ద ఆరు సంవత్సరాలు శిక్షణ తీసుకొని బ్లాక్ బెల్ట్ గో డాన్ సాధించింది. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించింది. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (తాగ్‌తా) బంగారు పతాకం సాధించారు. నేటి సమాజంలోని మహిళలకు ఆత్మ రక్షణకు ధైర్య సాహసానికి నిదర్శనం గా నిలుస్తుంది. గాంధీజీ ఆకాంక్ష ఇది. అర్ధరాత్రి స్త్రీ ఒంటరిగా నడిరోడ్డు మీద ధైర్యంగా సంచరించగలిగిన రోజు మనదేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు... అని ఆకాంక్షి ఒచాడు బాపూజీ. అర్ధరాత్రి ఒంటరిగా ప్రయాణం చేయడానికి స్త్రీ ధైర్యం చేస్తోంది. కానీ సంస్కారం లోపిస్తున్నది మగవాళ్లలోనే. అయితే మహిళ ఒకప్పటిలాగా ఉండడం లేదు. ఆకతాయి మగవాళ్లు ఏడిపిస్తారని ముడుచుకు పోవడం లేదు. దాంతో తక్షణమే అప్రమత్తమై మెళకువలతో వేగంగా స్పందిస్తుంది. నైటిప్ట్, డ్యూటీలో భాగంగా బయట ప్రదేశాలకు వెళ్లాల్సిన వాళ్లు తప్పనిసరిగా స్వీయరక్షణ పద్ధతులు నేర్చుకుని తీరాలి. మనలో ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడే. ఏదైనా సాధించగలమనే ధైర్యం కూడా వస్తుంది. పక్షులు, జంతువులు. స్త్రీపురుష భేదం లేకుండా వేటికవి తనను తాను రక్షి ఒచుకుంటాయి. మనిషికెందుకు ఈ తేడా? సమాజం విధించిన పరిధిలో కుంచించుకుపోవడం వల్లనే స్త్రీ బాధితురాలిగా మిగులుతోంది. అంతేతప్ప స్త్రీలో తనను త ా న ్ ర రక్షి ఒచుకోగలిగిన శక్తి లేక కాదు. దేహదారుఢ్యంలో పురుషుడికి సమానం కాకపోవచ్చు. కానీ తనను తాను పురుషుడికి దీటుగా తీర్చిదిద్దుకోవడంలో మాత్రం వెనుకబాటుతనం ఉండదు. ప్రతి ఒక్క బాలిక, మహిళ స్వీయ రక్షణ చిట్కాలను నేర్చుకుని తీరాలి. మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్కి చాలా శక్తి కావాలని, ఆడపిల్లలు ఈ ప్రాక్టీస్ చేస్తుంటే లాలిత్యాన్ని






కోల్పోతారనేది కేవలం అ ఎ ో ఎ ా ా మాత్రమే. సాధారణంగా ఉండాల్సిన ఫిట్నెస్ చాలు. ఈ ప్రాక్టీస్తో దేహం శక్తిమంతం అవుతూ, ఫ్లెక్సిబుల్గానూ ఉంటుంది. నిజానికి ప్రమాదం ఎ దు ర ై న ప్ప ు డు స్పందించాల్సింది మెదడు. ఈ ప్రాక్టీ మెదడు చురుగ్గా ఉంటుంది.

వెనుక నుంచి వస్తే..1. ఆల్టర్నేటివ్ ఎల్బో స్ట్రైక్...ఇది ఆగంతకుడు వెనుక నుంచి దాడి చే సి న ప్ప ు డు ప్రయోగించాల్సిన టెక్నిక్. మోచేతిని భుజాల ఎత్తుకు లేపి దేహాన్ని తాడులా వె ు లి తి ప్ప ు తూ న్ న ట్ల ు తిరుగుతూ మోచేతితో ఆగంతకుడి ముఖం మీద దాడి చేయాలి. అతడు తేరుకునేలోపు వేగంగా మళ్లీ మళ్లీ దాడి చేయాలి. మోచేతితో దాడి చేస్తున్నప్పుడు పాదాన్ని దేహ కదలికకు అనుగుణంగా గాల్లోకి లేపి, దేహం బరువును మునివేళ్ల మీద మోపాలి. అప్పుడే మోచేతి అటాక్ సమర్థంగా ఉంటుంది.

ఆగంతకుడు ఎదురుగా ఉంటే...1. హేమర్ స్ట్రైక్...చేతిలో ఉన్న వస్తువే ఆయుధం. బండి తాళం అయినా సరే. ఏమీ లేకపోతే చేతులే ఆయుధం. చేతిలో ఉన్న ఆయుధంతో సుత్తితో గోడకు మేకు కొట్టినట్లుగా ఆగంతకుడి ముఖం మీద దాడి చేయాలి. చేతిలో ఏమీ లేకపోతే పిడికిలి బిగించి దాడి చేయాలి. 2. గ్రోయిన్ కిక్...చేతులతో చేసిన దాడి సరిపోకపోతే కాళ్లకు పని చెప్పాలి. మోకాలి దెబ్బ ఆగంతకుడి కాళ్ల మధ్య తగలాలి. ఈ దాడితో చాలావరకు తాత్కాలికంగా దేహభాగం పక్షవాతం సోకినట్లు చచ్చుబడిపోతుంది. అతడు తేరుకునేలోపు పారిపోవచ్చు లేదా పోలీసులకు పట్టించవచ్చు. అర్ధరాత్రి డ్యూటీ చేయలేమంటే కుదరదు. అంతేకాదు. విలువలు పతనమవుతున్నాయి కూడా. ఇలాంటప్పుడు ప్రతి ఒక్కరూ స్వీయరక్షణ మెళకువలు నేర్చుకోవాల్సిందే. అప్పుడే ఏ పరిస్థితులనైనా హ్యాండిల్ చేయగలననే ఆత్మవిశ్వాసం వస్తుంది. మహిళలు కూడా ఈ వయసులో ఇంకేం నేర్చుకుంటాం అనుకోకూడదు. కనీసంగా కొన్ని టెక్నిక్లనైనా ప్రాక్టీస్ చేయాలి. అప్పుడే 'నన్ను నేను రక్షి ఒచుకోగలనుఖి అనే ధైర్యం వస్తుంది. ఆ ధైర్యమే ముందుకు నడిపిస్తుంది.




## యూరియా పంపిణికై ప్రత్యేక ఏర్పాట్లు

### -ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పి తిరుపతిరావు

*గార్ల, సెప్టెంబర్10, (ప్రభాతవార్త):*

మండలంలోని కొత్తపోచారం గ్రామంలో రైతువేదిక వద్ద రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం డిఎస్పి తిరుపతిరావు గార్ల-బయ్యారం సిఐ రవికుమార్‌తో కలసి పరిశీలించారు. రైతులకు యూరియా పంపిణీ కోసం జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా యూరియా పంపిణీ చేయాలన్నారు. రైతులు అధికారులకు సహరిస్తే పంపిణీ సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రియాజ్ పాషా, ఏవో రామారావు తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పనుల భవనాల నిర్మాణాలను వేగవంతం చేపట్టాలి

**నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**పనుల పురోగతిపై వివరాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అంగన్‌వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి



కార్యాలయంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, మహిళా సంక్షేమ, డిపిఓ, డిఆర్డీఓ, టీడబ్ల్యూ ఐడిసిలతో అంగన్ వాడి, గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ ప్రగతిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భవనాల నిర్మాణం లోపాలు లేకుండా నాణ్యతతోపాటు వేగం కూడా పెంచాలని సూచించారు. పనుల పురోగతి వివరాలను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో వేగం పెంచాలని, కాంట్రాక్టర్లు నిరక్ష ్యం వహించరాదని స్పష్టం చేశారు. భవన నిర్మాణ పనులు పూర్తయ్యేలా కృషి చేయాలని స్పష్టంచేశారు. పంబాపూర్ ప్రాథమిక మపాఠశాల అవరణలో అంగన్ వాడి భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం జరగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్ వాడి, వైద్య, పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, డిఆర్డీఓ బాల కృష్ణ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య, టిజి డబ్ల్యూఐడిసి డిఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారు కుమారస్వామి**

చిట్యాల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :




వర్షాకాలంలో పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి కుమారస్వామి అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో పశు వైద్య ఆసుపత్రిని ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, వ్యాక్సిన్, మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి కుమారస్వామి మాట్లాడుతూ వర్షాకాల సీజన్ లో పశువులకు సంభవించే వ్యాధులను వ్యాక్సిన్ ద్వారా అరికట్టాలని ఉన్నారు. అంతు చిక్కని వ్యాధుల లక్షణాలు కనిపిస్తే నేరుగా పశు వైద్య ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించాలని పేర్కొన్నారు. పశు వైద్య కేంద్రాల్లో లింగ నిర్ధారిత వీర్యం అందుబాటులో ఉందని, పశువులకు వినియోగిం చుకోవాలని సూచించారు. ఆయన వెంట పశు వైద్య అధికారి విజయ్, రైతులు ఉన్నారు.

## ఎస్ జీఫ్ మండల స్థాయి క్రీడలు

కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కాటారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కస్తూరిభా, మోడల్ పాఠశాలలో, అన్ని రకాల ప్రభుత్వ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయయులకు 15న, బాలికలకు 16న, బాలురకు అండర్ 14 ఇయర్స్, 17 ఇయర్స విభాగంలో కోకో, కబడ్డీ, వాలీబాల్, టోర్నమెంట్, కం సెలక్షన్స్ నిర్వహించబడుతుందని తెలిపారు. అండర్ 14 ఇయర్స్ విభాగంలో 1లోపు ఉండాలని, అండర్ 17 ఇయర్స్ 1/1/200 9 తర్వాత జన్మించి ఉండాలన్నారు. కావున ఈ తేదీ పోటీలలో పాల్గొని క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు, స్టడీ కండక్ట్ సర్టిఫికెట్ తో ఉదయం తొమ్మిది గంటలకు టి జి టి డబ్ల్యూ యు ఆర్ జె సి బాయ్స్ కాటారం పాఠశాల క్రీడా మైదానంలో ఎస్జీ ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానంతో పాటు జోనల్ లెవెల్ కి సెలక్షన్ చేయబడుతుంది అని మండల విద్యాధికారి శ్రీదేవి తెలియజేశారు.

## వెంకటేశ్వర్లపల్లిలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు వినతి పత్రం ఇచ్చిన మహిళలు**

రేగొండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



గోరి కొత్తపల్లి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలని కోరుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శివమణి గ్రామైఖ్య మహిళలు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో మొత్తం 25 సంఘాలు 320 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకో వడానికి గది లేకపోవడం ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేకు సభ్యులు తెలిపారు. కాగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే భవనం మంజూరు ఇచ్చి శంకుస్థాపనకు మళ్ళీ వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వస్తానని ఎమ్మెల్యే చెప్పారు. మహిళలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా విడుద ఇన్చార్జి ఎంపీడీవో శ్రీరామమూర్తి

మల్హర్ రావు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి ఎంపీటీసీ స్థానాల వారీగా తుది ఫోటో ఎలక్ట్రోల్ జాబితా మరియు తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రజా పరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని ఇన్చార్జి ఎంపీడీవో శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం

మల్హర్ రావు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ సందర్భంగా కృత్రిమ మేధస్సు( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) ను ఉపయోగించుకొని హోప్ ఏఐ ఆంటీ సూసైడ్ మెంటల్ హెల్త్ బూట్ అనే ఆప్ ను తెలంగాణ ఐటి హబ్ హైదరాబాదులో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు ఈ యాప్ ప్రపంచంలోనే మొదటిదని ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి పూర్తి సహాయ సహకారాలు ఇస్తుందని ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న వ్యక్తి పూర్తి మానసిక స్థితిని అర్థం చేసుకొని ఆత్మహత్య నిర్ణయాన్ని వాయిదా వేయడానికి అతని యొక్క సమస్యను పూర్తిగా వెన్నంటి ఉండి బాధితులతో మాట్లాడుతూ పరిష్కారం దిశగా ఈ యాప్ పని చేస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు రైతులు మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడి లకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అలాంటి వారి మానసిక స్థితిని అర్థం చేసుకొని వారి సమస్యకు పరిష్కారాన్ని ఈ కృత్రిమ మేధస్సు యాప్ పనిచేస్తుందని ఈ యాప్ సమాజానికి చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజిసి కౌన్సిల్ మెంబర్ దండు రమేష్. జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అజ్మీర జంపయ్య. కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ భీముని సారయ్య మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగవెల్లి సంతోష్. భూక్య మోహన్ చుంచుల ఓదేలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

మల్హర్ రావు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి మండల రజక సంఘం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పావురాల ఓదేలు, మండల ఉపాధ్యక్షుడు కనుకూల రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ పైడాకుల సమ్మయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు పైడాకుల లక్ష ్మయ్య ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పైడాకుల రాజసమ్మయ్య, గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు పైడాకుల పోచ మల్లయ్య ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ప్రమాదం వాటర్ సంపులో పడి ఆర్టిజన్ కార్మికుడు మృతి

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన తూండ్ల సురేష్ (34) వాటర్ సంపులో పడి మృతి చెందాడు. గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం గత 15 సంవత్సరాలుగా చెల్పూర్ కేటీపిపి లో గ్రేడు ఆర్టిజన్ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న సురేశ్ విధి నిర్వహణలో భాగంగా మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో నైట్ షిఫ్ట్ డ్యూటీ చేయడానికి వెళ్లిన క్రమంలో డ్యూటీలో భాగంగ రాత్రి సమయంలో వాటర్ సంపు లోని వాటర్, బాటం యాష్ లెవెల్ చూస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి వాటర్ సంపు లో పడి మృతి చెందడం జరిగిందని. ఎస్ఐ తెలిపారు మృతునికి ఈత రాకపోవడంతో మృతి చెందాడని మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు ప్రారంభించారు. సురేష్ కు కుమారుడు కుమార్తె ఉన్నారు.



## టీఎంయూ నూతన కమిటీ ఎన్నిక

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ మజ్దూర్ యూనియన్ నర్సంపేట డిపో టీఎంయూ డిపో నూతన కమిటీ ఎన్నిక బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్.కే.వై.పాషా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆర్.రెడ్డి, రీజనల్ చీఫ్ అడ్వైజర్ ఎమ్.ఎస్.రావు,రీజనల్ కార్యదర్శి జితేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం జరిగిన నూతన డిపో కమిటీ ఎన్నికల్లో డిపో అధ్యక్షుడిగా వేముల రవి,డిపో కార్యదర్శిగా బి.ఆర్ కుమార్, డిపో చైర్మన్‌గా బత్తిని రవి, చీఫ్ అడ్వైజర్‌గా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహులు, గ్యారేజీ సెక్రటరీగా యుధిష్టర్, గ్యారేజ్ అధ్యక్షుడిగా రమేష్, జాయింట్ సెక్రటరీగా రాజు ఎన్నికయ్యారు. మల్లికార్జున్,ఎస్.కే. అహ్మద్,హర్సింగ్ ఎం.బి.పతి, ఎం.కే. స్వామి, ఎన్. రాజాలు, కె.వి. సాగర్,కె. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్ సైన్స్‌పై కార్యాశాల

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట అటానమస్‌లో భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్ పై ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ సౌజన్యంతో బుధవారం వర్క్ షాప్ ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ రోబోటిక్స్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలలో ఒక్క అడుగు ముందు ఉంటూ అభివృద్ధి చెందుతున్న భారతదేశం లాంటి దేశాలలో ప్రాథమిక దశలో ఉందని కావున విద్యార్థులు రోబోటిక్స్ ని నేర్చుకుని భారతదేశానికి సేవ చేయాలని తమ ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలుపుతూ ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న కళాశాలలకు సహకరిస్తున్న సోహం అకాడమీ అధ్యక్షులు కే. సహదేవ్ గారికి కళాశాల తరపునప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. సోహం అకాడమీ డైరెక్టర్ కె.సహదేవ్ గారు మాట్లాడుతూ మా అకాడమీ తరపున తెలంగాణ రాష్ట్రంలో 450 పాఠశాలలు, కళాశాలలో మా యొక్క ఆర్గనైజేషన్ టీం తో ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి పూనుకున్నామని దీని ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, తద్వారా విద్యార్థులతో మిగిలిన విద్యార్థులకు శిక్షణ కొనసాగించడం, ముఖ్యంగా పేద విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలను భాగం చేయడమే ముఖ్య ఉద్దేశమని వారికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆర్థిక తోడ్పాటును అందించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి సంస్థ సహకరిస్తుందని తెలియజేశారు. సోహం అకాడమీ ట్రైనర్స్ ప్రహర్ష, శ్రీకాంత్,రాణితో పాటు గణిత శాస్త్రం విభాగం నుంచి ఆర్ .రుద్రాణి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ పూర్ణచందర్, స్టాఫ్ సెక్రెటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ సోమయ్య, ఎస్ కమలాకర్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రాజీరు, డాక్టర్ గాయత్రి, డాక్టర్ సంధ్య, ఎస్ రజిత, డాక్టర్ భద్రు వీరన్న, పిడి రమేష్, గ్లోరీ , మాధవి, నిజాం, రాకేష్, దివ్య, దేవేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమామార్థ్యాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



విద్యార్థుల సామార్థ్యం పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో నాచినపల్లి, మల్లంపల్లి, పాఠశాల ఉపాధ్యాయులతో బుధవారం రెండో రోజు శిక్షణా కార్యక్రమం డిజిటల్ లెర్నింగ్‌పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాఠాలు బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ, జ్యోతిలక్ష్మి, రిసోర్స్ పర్సన్ రఘుపతి, రామకృష్ణ, శ్రీనివాస్, స్వప్న, ఉపాధ్యాయులు నాంపెల్లి రజయ్య, రాంప్రసాద్, విజయలక్ష్మి, రవి, ఉమారాణి, అరుణ, వీరన్న, శ్రీనివాస్, సృజన, లింగారెడ్డి, శోభన్‌బాబు, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్ స్కాలర్షిప్‌లు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు పైన ఆధారపడి విద్యను చదువుకుంటున్నారు. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. 2023 ఆగష్టు సెప్టెంబర్ 2025 మార్చి నెల వరకు ప్రభుత్వం ఎదురు చేసిన ఉపకార వేతనాల మంజూరు టోకెన్లు వచ్చి ప్రభుత్వం దగ్గర దాదాపు 800 కోట్లపై చిలుకు పెండింగ్లో ఉన్నాయని నేటికీ వాటికి మోక్షం కలగడం లేదని అన్నారు. ఇంకా మంజూరు కానీ ఉపకార వేతనాలు మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యలు విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షి గా పెండింగ్ లో ఉన్న బకాయిలను ఈ సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి 2026 మార్చి సంవత్సరానికి గాను 12 నెలల్లోనే బకాయిలు విడతల వారిగా పూర్తి చేస్తామని ప్రకటించి 6 నెలలు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయక పోవడం దారుణం అని అన్నారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి, ఆచార్య విద్యా సంస్థల చైర్మన్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా నాయకులు తరిగొప్పుల మల్లేష్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చెట్లబోయిన రఘు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షులు గోపగాని నాగరాజు, జనరల్ సెక్రటరీ చామంతుల రమేష్, చెన్నారావుపేట మండల యూత్ అధ్యక్షులు బోనగిరి శరత్, కార్యదర్శి గొర్రె వంశీ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా రమేష్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాషబోయిన రమేష్, గౌరవ అధ్యక్షులుగా జినుకుల కనుకమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మంగిడి సాంబయ్య, కర్రె కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా మంచాల సారయ్య, పానుగంటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎదురగబోయిన భద్రయ్య, కార్యదర్శిగా బొమ్మెర కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా టేకుల బాబు, కోశాధికారిగా అరకాల సారయ్యలు ఎన్నికయ్యారు. అలాగే యూత్ ప్రెసిడెంట్లుగా సొరపు సాంబరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కర్రె కర్తాకర్‌లు ఎన్నికయ్యారు. కాగా ఈ కమిటీ ఎన్నికలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, ఈర్యానాయక్, భూక్య భాస్కర్, మహబూబాబ్ రాథోడ్, శ్రావణ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్, మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్, చిప్ప ఈశ్వర్, పానుగంటి యాకయ్య, గందం బుచ్చిరాములు ఉన్నారు.

## మానవ హక్కుల సంఘం నూతన కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



అంతర్జాతీయ మానవ హక్కుల నూతన మండల కమిటిని సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షు రాలుగా గంగిడి కవిత, ఉపాధ్యక్షులుగా కత్తి స్వామి, ప్రధాన కార్యదర్శిగా మాదారపు శ్రీను, మండల కన్వీనర్‌గా బండి వద్దు, ముఖ్య సలహాదారులుగా ఒరుగంటి కట్టయ్యలు ఉన్నారు. అలాగే చెన్నారావుపేట గ్రామ కమిటిని తీగల అశోక్‌కుమార్, లింగగిరికి పాలకుర్తి వెంకన్న, ఖాదర్‌పేటకు అరిగెల కుమారస్వామిలు ఎన్నికయ్యారు. డివిజన్ ఇంచార్జి నర్మెట్ట యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవికిరణ్, ఉపాధ్యక్షులు నాగరాజు, కొమ్ముల దిలీప్, ప్రధాన కార్యదర్శి సునిత, కోఆర్డినేటర్ కారు స్వామి, సాదు నర్సింగరావు, బాబు, మర్రి మంజుల, కుసుమ ఆమని, మేకల సుధ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-అదనపు డి ఆర్ డి ఓ రేణుక**

నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మహిళలను ఆర్థికంగా ఎదిగా విధంగా స్వ శక్తితో ముందుకు సాగాలని తద్వారా మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అదనపు డి ఆర్ డి ఓ రేణుకా దేవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం మదర్ తెరిసా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత అధ్యక్షతన నెలవారి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు డిఆర్డిఓ రేణుక దేవి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామంలో సంఘాల్లో చేరకుండా మిగిలి ఉన్న మహిళలు వెంటనే సంఘాల్లో చేరాలని ఆమె సూచించారు. మహిళా సంఘాలలో చేరడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు లింకేజీ తో పాటు శ్రీనిధిల ద్వారా ప్రభుత్వం రుణాలు ఇప్పించి ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదిగి ఎదుగుతాయని ఆమె అవగాహన కల్పించారు. మహిళా సంఘాల బలోపేతం ద్వారా కుటీర పరిశ్రమలను నెలకొల్పుకొని ఆర్థిక స్వాలంబన దశగా ముందుకు సాగాలన్నారు. బాలికా సంఘాలను ఏర్పాటు చేసుకొని 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు బాలికలను సంఘాలుగా ఏర్పాటు చేసి పదవ తరగతి ఉత్తీర్ణత కాని వారికి ఓపెన్ టెన్త్ ద్వారా ఫీజు కట్టడానికి ఇంకా సమయం ఉందని దీనిని ఓపెన్ టెన్త్ ఫీజు కట్టి పరీక్ష రాయించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం దాసు బిఎల్ ఏపీఎం రాజు స్థానిక ఏపిఎం సుధాకర్ సారయ్య. కార్యదర్శి స్వప్న. కోశాధికారి మోనిక. సీసీలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

బయ్యారం,సెప్టెంబర్10,ప్రభాతవార్త:



మహిళా ధీరత్వానికి ప్రతీకగా చాకలి ఐలమ్మ నిలిచారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజమణి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాటానికి స్పూర్తిగా నిలిచారన్నారు. తొలి భూపోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ అని, భూమికోసం, భుక్తికోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, కుమారస్వామి, గిరి, సరిత, సదాశివుడు, భాస్కర్, బాబులాల్, మనోజ్‌కుమార్, సుస్మిత, రాములు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా శాఖా అధికారికి మెమోరాండం..

ఏజెన్సీ విద్యపైన దృష్టి పెట్టాలని కోరిన...

ఆదివాసీ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు

కొర్స నర్సింహా మూర్తి..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** వాజేడు వెంకటాపురం ఏజెన్సీ మండలాల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతోందని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు .వెంకటాపురం, వాజేడు మండలాల్లో విద్యార్థులు వదుల సంఖ్యలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు మాత్రం ఒక్కొక్కరే ఉన్నారని ఆయన అన్నారు.. బుధవారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో జిల్లా విద్యా శాఖా అధికారి సిద్దార్థ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి 11 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి కానీ ముప్పై శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే ఉన్నాయిని డిఈఓ సిద్దార్థ రెడ్డి కి వివరించారు . ఏకోపాధ్యాయ పాఠశాలలు కేవలం కేర్ టేకింగ్ స్కూల్స్ వలే నడుస్తున్నాయన్నారు. విద్యా బోధనా సరిగా జరగడం లేదన్నారు. పాఠశాలకు ఒకే ఉపాధ్యాయుడు ఉండడంతో సమయం మొత్తం పిల్లలను నియంత్రించడానికి సరిపోతున్నది అన్నారు.ప్రాథమిక ఉచిత నిర్బంధ విద్య గిరిజన విద్యార్థులకు అందడం లేదన్నారు . 317 ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన కొందరు ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించడం లేదని జిల్లా కేంద్రాల నుండి వందల కిలోమీటర్లు ప్రతి రోజూ ప్రయాణం చేసి పాఠశాలకు వస్తున్నారని అన్నార. ఆ ప్రయాణంలో అలసి పోయిన ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రంగా బోధించలేక పోతున్నారు అని అందువల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలియ జేసారు . విద్యా బోధనలో టి ఎల్ ఎం మెటీరియల్ ఉపయోగించడం లేదని కుర్చీకి పరిమితమై పాఠాలు బోధిస్తూ ఉన్నారని విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు . తమ బిడ్డల క్వాలిటీ చదువుల కోసం పేద గిరిజన బిడ్డల బ్రతులను కాలరాస్తూ ఉన్నారు అని వినతిపత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రతి నెల వేల రూపాయల ఏజెన్సీ అలవెన్స్ లు తీసుకుంటూ జిల్లా కేంద్రాల నుండి వస్తున్నారు. ఎక్కువ సమయం సెల్ ఫోన్ తోనే గడుపు తున్నారు అని అన్నారు . పాఠశాల సమయాన్ని వృధా చేస్తున్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటేనే గిరిజన విద్యార్థులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు . చదవడం రాయడం, చతుర్విద ప్రక్రియలు చేయలేక పోతున్నారన్నారు. ఐదో తరగతి విద్యార్థులు ఆంగ్లం చదవలేక పోతున్నారు అని పేర్కొ న్నారు. వెంకటాపురం మండల పరిధిలో ఏకన్న గూడెం పాఠశాలలో (32) మొట్ల గూడెం12 బర్లగూడెం 27, శాంతి నగర్ 17 కోయబెస్తా గూడెం 13, యోగితానగర్17 ముత్తారం 37 వాజేడు మండలం లోని బిజినె పల్లి 17, మొరుమూరు 21 మొరుమూరు కాలని 22 అరుణా చలం పురం 20 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఈ పాఠశాలల్లో ఏకోపాధ్యా యులు పని చేస్తున్నారని అన్నారు. సగానికి పైగా ఉపాధ్యాయులు లేక డిప్యూటేషన్ మీద ఏకోపాధ్యాయులను పెట్టి పాఠశాలలు నడపడం దురదృష్టకరం అన్నారు . ఏజెన్సీ ప్రాంతంలో నిరక్ష రాష్యత, బడి ఈడు పిల్లల డ్రాపట్స్ బాలకార్మికులు అధికంగా అన్నారు అని ఏజెన్సీ ప్రాంతంలో కావాల్సి న మేరకు ఉపాధ్యాయులను నియమించాల్సి న అవసరం ఉన్నది అన్నారు . ఏజెన్సీ లో నిరక్ష రాష్యత లేకుండా చేయాలనీ కోరినారు. పెనుగోలు కాలని గ్రామంలో ఇరవై మంది విద్యార్థులు ఉన్నారని ఒక పాఠశాల మంజూరు చేయాలనీ కోరినట్లు నర్సింహా మూర్తి తెలిపారు. పాయం అజయ్, ఉయిక మహేష్, బొగ్గుల నారాయణ, పాయం నర్సింహా రావు , శ్యామల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఏజెన్సీలో అక్రమ పట్టాలు రద్దు చేయాలి.

తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కమిటీ.



**వెంకటాపురం ప్రభాత వార్త,**గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వదీనపర్చుకోవాలని బుధవారం తహసీల్దార్ కి టిబిఎఎస్ వెంకటా పురం మండల తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ వెంకటాపురం మండల కేంద్రంలో సర్వేనెంబర్ 69 లోఉన్న ప్రభుత్వ భూమిని గిరిజనేతులు కబ్జా చేసి ఎల్ టి ఆర్ 1/70 చట్టాలకు విరుద్ధంగా ఆక్రమించి క్రయవిక్రయాలు చేస్తున్న రెవిన్యూ అధికారులు స్పందించడం లేదని ఆయన అన్నారు.గతంలో ఉన్న ఐఎఎస్ అధికారి ఆ స్థలంలో దిమ్మలు నిర్మించి ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని అయినప్పటికీ క్రమక్రమంగా స్థలం గిరిజనేతుల కబ్జాలకు గురవుతుందని ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ గ్రామపంచాయతీ అధికారులకు ఉందని ఆయన అన్నారు.వెంటనే మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో బోర్డులను ఏర్పాటు చేసి ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో రెవెన్యూ కార్యాల యంలో పనిచేసిన ఒక ఉద్యోగి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన దానిపై జిల్లా కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేసి ఉన్నామని జిల్లా కలెక్టర్ తక్షణమే బోర్డ్ ఏర్పాటు చేసి ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనపరచుకోవాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు అలా చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వ స్థలాల్లో కబ్జాదారుల పైన చర్యలు తీసుకోకపోవడం వలన ఇటువంటి కబ్జాలు పెరిగిపోతున్నాయని ఇకనైనా అధికారులు కబ్జాదారులపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కుడుముల నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఉండం రామచంద్ర ప్రసాద్ ,కార్యదర్శి పూనెం నాగరాజ్, కోరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# మైదం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క

మహేష్ మృతికి కారకులైన వారి పై చర్యలు తీసుకున్నాం

జోలలు పట్టి పైసలు వసూలు చెయ్యడం సిగ్గు చేటు

శవ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ బిఆర్ఎస్ పార్టీ

**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : ములుగు** మున్సి పాలిటీ లో శానిటేషన్ వర్కర్ గా పని చేస్తూ ఈ నెల 3న మైదం మహేష్ పురుగు ల మందు తాగి మరణించగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ముగ్గురి పిల్లల మీద 4 లక్షల రూపాయల ఫిక్స్ డిపాజిట్ లను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మైదం మహేష్ మృతిని తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. మహేష్ మృతికి గల కారణాలు తెలుసుకొని మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగినదని కావాలని ప్రభుత్వం పై బురద చల్లాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దందాలు చేసే నాయకులు జోలలు పట్టుకొని ఆదుకోవడం బాధాకరం అని ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకుంటే మంచిదని శవ రాజకీయాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మీరు చేస్తుంది మహేష్ మీద వారి కుటుంబం మీద ప్రేమ తో కాదని ఒట్ల కోసం నోట్లు వసూలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అదే విధంగా ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన దూడపాక మహేందర్ ఇటీవలే మరణించగా వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు ములుగు మున్సి పాలిటీ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాలంపేట ప్రధాన రహదారిపై ప్రమాద భరితంగా ఉన్న గుంతలు

గుంగుంతలో పడిపోతున్న వాహనాలు

పట్టించుకోని అధికార యంత్రాంగం

ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రధాన రహదారిపై లోతైన గుంత ప్రమాద భరితంగా మారింది. గుంతలో తరచూ భారీ వాహనాలు పడిపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనాలు, కార్లు, జీపులు, ఆటోలు ఈ రహదారి గుండా నిత్యం గణపురం, భూపాలపల్లి, ములుగు ప్రాంతాలకు వెళుతుంటాయి. సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ గుంతను పూడ్చివేయాలని పాలంపేట గ్రామస్తులు కోరుతున్నారు

# మహేష్ కుటుంబానికి అండగా ఉంటాం

విరాళాల సేకరణ ద్వారా వచ్చిన క్వింటన్నర బియ్యం

మైదం మహేష్ కుటుంబానికి అందజేత

భిక్షాటన మా యొక్క ఉద్దేశం కాదు

ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే మైదం మహేష్

కుటుంబానికి న్యాయం జరిగే దాకా పోరాటం చేస్తాం

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి

బడే నాగజ్యోతి

**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికునికి ఐదు నెలలుగా జీతాలు రాక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి తెలిపారు.ములుగు మండలంలోని మాధవరావుపల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి చనిపోయిన మైదం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, సేకరించిన విరాళాలను 101116/ రూపాయలతో పాటు క్వింటన్నర బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ సఫాయి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి మైదం మహేష్ బలి అయ్యాడని దీనికి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని కోరారు. మైదం మహేష్ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని ఆమె విమర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సి న సర్కార్ మహేష్ మరణ పై దుష్ప్రచారం ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్ల అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియో సృష్టికి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని బడే నాగజ్యోతి ప్రశ్నించారు. ఆదుకోవాల్సి న సర్కార్ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టారని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వం ఘోర వైఫల్యం కప్పుపుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు.. మైదం మహేష్ కుటుంబానికి న్యాయం జరగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేపట్టి విరాళాలు సేకరించి, వారి కుటుంబానికి అందించామని ఆమె తెలిపారు.



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మైదం మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పోరిక విజయరామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, గద్దం భద్రయ్య, జన్నారపు శ్రీనివాస్, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, ఇరుప విజయ, కొమురం సిద్దు, కోడపాక మహేందర్, ఆరెపల్లి కిషన్, ఎండి నాజర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనం చాకలి ఐలమ్మ

చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు ఆదర్శం
సీఐ శ్రీనివాస్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 10:** తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనం చాకలి ఐలమ్మ అని, ఐలమ్మ పోరాటం భావితరాలకు ఆదర్శమని ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని వై జంక్షన్ నందు వీరనారి ఐలమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐలమ్మ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు .తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ ,అణగారిన వర్గాల హక్కుల కోసం, సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు. వీరనారి ఐలమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వై జంక్షన్ నందు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ దళపతి (చలపతి),



విగ్రహ నిర్వాహణ కమిటీ అధ్యక్షులు పర్వతాల దయాకర్ ,కోశాధికారి ముక్కెర లాలయ్య, ప్రధాన కార్యదర్శి మడిగల సురేష్, ఎంపీడీవో శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు ఈర్స వడ్ల వెంకన్న, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, చిటమట రఘు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ , ముక్కెర లాలయ్య, మరియు చింతలపల్లి వెంకటేశ్వర్లు, పర్వతాల లాలయ్య, సుమన్ ,శివాలయం కమిటీ చైర్మన్ మడుగురిప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు దావూద్, వీ సం నరసయ్య,రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం రాక కోసం ముస్తాబు కానున్న మేడారం

అధికారుల దృష్టంతా జాతర వైపే,,
ఏర్పాట్లను చేయనున్న అధికా రులు,,
ప్రత్యేకదృష్టి పెట్టిన మంత్రులు కొండసురేఖ,సీతక్క,,
13 నాటికి పనులు ప్రారంభించాలన్న సి ఎం కోరిక నెరవేనా?



**మేడారం ప్రభాతవార్త** 10 సి ఎం రేవంత్ రెడ్డి రాక కోసం మేడారం ముస్తాబు కానున్నది. జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ అద్వర్యంలో అధికారులంతా నిమగ్నమై ఉన్నారు. మంగళవారం మంత్రిసీతక్క ఈవిషయంపై మేడారంలో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఆయాశాఖల అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. సి ఎం వెంబడి ఇద్దరు మంత్రులు వీలైతె పొన్నంప్రభాకర్ కూడావచ్చె అవకాశం ఉందని తెలుస్తుంది. మాష్టర్ ప్లాన్ రూపొందించి దానిప్రకారమె జాతర పనులు రూపొందించాలని ఇప్పటికె ఆర్కియాలజిస్టు, ప్రభుత్వ ప్రదాన కార్యదర్సులు సలహ, సూచనలు, గిరిజన సంప్రదాయం ప్రకారమె గద్దెల ఆవరణలొ పనులు చేయించుతామని వెల్లడించిన విషయం విదితమె. ఈ నెల 13 మేడారానికి సి ఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున అప్పటికె పనులు ప్రారంమై ఉండాలని ఆదె శించారు. కాని అలా ఎలా కుదురు తుందని పలుశాఖలకు చెందిన సీనియర్ అధికారులు అన్నట్లు, తెల్సింది ఇంకా రెండురోజులె ఉంది. ఈలోపల ఏ పనులు ప్రారంబిస్తారు. టెండర్లెకాలేదు. ఇదేమిచోద్యమో అన విధంగా నెలకొంది. ఏది ఏమైన వేచిచూడాల్సిందె. సి ఎం రాక కోసం ఏపని మొదలు పెట్టాలనెది ఇటు ఐటి డి ఏ అధికారులు అటు జిల్లాపాలనా అధికారులు తలమునకలై ఆలోచనలొ పడ్డారు.మొత్తానికి పనులు ప్రారంభించా లనే ఆలోచనలొ ఉన్నారు.అధికారుల దృష్టంతా జాతరపైనె ఉండటం గమనార్హం ఉంది. ఏది ఏమైన ఎండొమెంట్ పనులే కనిపిస్తున్నాయి.

# ఎస్సీ ఉపకులాల సంక్షేమానికి పాటుపడుతా

నియోజక వర్గంలో 100 ఇండ్లు కేటాయిస్తా
జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తా
పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** ఎస్సి ఉప కులాల అధ్వర్యంలో ములుగు గిరిజన భవన్ లో కృతజ్ఞత సన్మాన సభ గడ్డం వెంకటేశ్వర్లు సభ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సభకు మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అధితి విచ్చేసి మాట్లాడుతు ములుగు జిల్లా లో ఉన్న ఉప కులాలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఇస్తానని నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక అవకాశం ఇస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నియోజకవర్గంలో ఉపకులాలకు 100 ఇండ్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రంలో ఉప కులాలకు కమ్యూనిటీ భవనాన్ని నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. ఉపకులాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ చేసి చేసిందని అన్నారు ఈ సందర్భంగా ఎస్సీల వర్గీకరణ చేసినందుకు కృతజ్ఞతగా సీతక్కకి ఉప కులాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపకులాల నాయకులు తూర్పాటి కుమారస్వామి, బుద్ధుల రమేష్, జన్నార రమేష్, కర్ణగంటి గోపాల్, వెంకట్రామ నరసయ్య, మిత్తుల పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, జబర్దస్త్ రాజమోళి, సింగర్ రమేష్, సింగర్ రజిత, పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గజవెల్లి గణపతి, చిందు హక్కులపోరాట సమితి



పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ చంద్ర, జెన్కో జూనియర్ అకౌంటెంట్ తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు నెమలి నరసయ్య, జన్ను రవి, మాదిగలు గణేష్, రాజేశ్వర్, శ్రీకాంత్, ప్రభాకర్, గోపి, మల్లేష్, శరత్, నక్క బిక్షపతి, అలాగే కలం ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్ అహమ్మద్, కొండపర్తి సదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న దాదాపు 30 మంది ఉత్తమ కళాకారులకు సీతక్క చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా కృతజ్ఞత సన్మాన సభ కన్వీనర్ కో కన్వీనర్లకు కూడా మంత్రి సీతక్క చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గడ్డం వెంకటేశ్వర్లు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సలహాదారుని కలిసిన వాజేడు కాంగ్రెస్ నేత

**ప్రభాతవార్త వాజేడు** తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని బుధవారం వాజేడు మండల కాంగ్రెస్ నేత కాకర్లపూడి సాయి కళ్యాణ్ కలిశారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి వేం నరేందర్ రెడ్డి ని కలిసిన ఆయన వాజేడు మండల సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వాజేడు మండలంలోని పెండింగ్ ప్రాజెక్టులు పలు అభివృద్ధి కార్యక్రమాలపై నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు.

# ఏటూర్‌నాగారం వార్త

## యునైటెడ్ వే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 10:



యునైటెడ్ వే స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏటూరు నాగారంలోఇటీవల వరదముంపుకు గురైన 21బాధిత కుటుంబాలకు బుధవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీవో శ్రీనివాస్ ,స్వచ్ఛంద సభ్యుల ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 26 కేజీల బియ్యం, నూనె ప్యాకెట్లు ,సబ్బులు, పప్పు దినుసులు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వేస్వచ్ఛంద సంస్థ సభ్యులు, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ సుధాకర్ ,వెంకయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంఈఓ అని సన్మానించిన పాత్రికేయులు.

ప్రభాతవార్త వాజేడు



ములుగు జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు స్వీకరించిన వాజేడు మండలం విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర రావును వాజేడు మండల పాత్రికేయులు శాలువాతో సత్కరించారు. మండలంలో గత పది విద్యాశాఖ అధికారిగా విశిష్ట సేవలందిస్తూ అందరి మనలో పొందుతున్న విద్యాశాఖ అధికారిని ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయడం కాకుండా అందరితో సౌమ్యుడిగా పేరున్న వెంకటేశ్వరరావు మరిన్ని అవార్డులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు షేక్ దావూద్, అరికెళ్ల వేణుబాబు, పసుపులేటి సతీష్, శిరుమర్తి మల్లికార్జున్, గార మల్లికార్జునరావు లు పాల్గొన్నారు.

## జిల్లాకే తనమానిక మైనకాటా పురం హైస్కూల్

జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీ ల్లో విద్యార్థుల
ప్రభం జనం,విద్యార్థులను అభినందించిన జిల్లా అధికారులు.,

**మేడారం ప్రభాతవార్త 10)** ములుగు జిల్లాకే కాటాపురం తనమానికంగా నిలుస్తుంది. ఏపోటీలు జిల్లా, రాష్టస్తాయిలో నిర్వహించినా ప్రథమస్తానంలో విద్యార్థులు నిలుస్తున్నారు. హైస్కూల్ కుపేరుకీర్థులు వస్తున్నాయి. కాగా ఉత్సవపోటీల్లొ విద్యార్థులు నిలబడి ప్రభంజనం సృష్టించారు. వివిదకళారూపాలను జిల్లాస్తాయిలొ ప్రదర్సించారు జిల్లాలోని అన్నిహైస్కూల్ విభాగాలు ఈపోటీల్లొ పాల్గొన్నాయి. ప్రథమబహుమతిని కైవాసం చేసుకున్నారు. కాటాపురం హైస్కూల్ విద్యార్థుల ప్రతివహైస్కూల్ కే కాకుండా గ్రామానికి కన్నతల్లిదండ్రలకు వన్నెతెస్తున్నారు. వేసవిలొజరిగిన పది పరీక్షల్లొ టెన్ కు టెన్ కొట్టారు. అంతెకాకుండా బాసర త్రిపుల్ ఐ ఐ టి లొ ఇద్దరు విద్యార్థలకు మెరిట్ లిస్టులొ సీట్ వచ్చింది. వరుసగా ఇదిరెండొ దపాగా ఉంది. విద్యార్థుల ప్రతిభ మట్టిలొ మానిక్యాలుగా నిలుస్తున్నారు. హైస్కూల్ ప్రదానోపాద్యాయులు బాణాల సుదాకర్ ,సక్రూ, వ్యాయమ, కళాపోషణ ఉపాద్యాయులు, మిగాతా ఉపాద్యాయుల ప్రోత్సహమె ప్రతిభ పురస్కారాల ఫలితంగా నిలుస్తుంది.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు

## ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్లు సత్య శారద దేవి,స్నేహ శబీరీష్



సెప్టెంబర్ 10 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)

తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో అజరామరమైన పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ.భూస్వాముల అణచివేతకు, దోపిడీకి తలవంచకుండా పోరాడి, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి అజరామరమైన ప్రతీకగా నిలిచారు.సమాజంలో సమానత్వం, న్యాయం,స్వాభిమానం కోసం నడిచే ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాయకం. చాకలి ఐలమ్మ త్యాగస్ఫూర్తి..హంటర్ రోడ్డు శాయంపేట లోని వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు సత్య శారద దేవి,స్నేహ శబీరష్ తో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్ నాగరాజు,అనంతరం మచ్ దేవ్ భవన్ లో వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్లు సత్య శారద దేవి,స్నేహ శబీరీష్, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,"చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో అజరామరమైన పోరాట స్ఫూర్తి. భూహక్కులు, సమానత్వం, దాస్యానికి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడి ఆ కాలంలోనే మహిళల ధైర్యానికి మార్గదర్శకురాలిగా నిలిచారు. మనమంతా ఆమె ఆత్మస్ఫూర్తిని స్మరించుకుంటూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలి"అని అన్నారు.వీరవనిత చాకలి ఐలమ్మ సామాన్య మహిళ అయినప్పటికీ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు. భూస్వాముల అణచివేతకు,దోపిడీకి తలవంచకుండా పోరాడి,బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి అజరామరమైన ప్రతీకగా నిలిచారు. ఆమె పోరాటం తెలంగాణ సాయుధ పోరాటానికి శక్తి నిచ్చింది.ఆమె చూపిన మార్గం మన సమాజంలో సమానత్వం, న్యాయం,స్వాభిమానం కోసం నడిచే ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాయకం.చాకలి ఐలమ్మ త్యాగస్ఫూర్తి మనమందరికీ దిక్సూచి, మహిళా శక్తి యొక్క ప్రతీక.ఈ వర్ధంతి సందర్భంగా ఆమె వీరత్యాగాలను స్మరించుకుంటూ,సమాన హక్కులు,న్యాయం కోసం పోరాటం కొనసాగించాలని మనమందరం సంకల్పిద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు,బీసీ సంక్షేమ శాఖ, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్

సెప్టెంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పీడిత వర్గాల ప్రతీక అని అన్నారు.అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత తెలిపారు.కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నాయీముద్దీన్, హరి రమాదేవి, రఘు, యాదగిరి, మూటిక రాజు, కోటేశ్వర్ రావు, జానకి రాములు, దేవమ్మ, శ్రీకాంత్ చారి,మహేష్, వీరస్వామి, అఫ్జల్, ఖలీల్, రాజ్ కుమార్, కోటి లింగం, శ్రీధర్ రావు, సర్ధార్, తదితరులు పాల్గొన్నారు.

# జమీయతుల్ ఉలమా హిందూ మండల కమిటీ ఎన్నిక

ధర్మసాగర్ సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త) :



బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రం జామియా మస్జిద్ ఆవరణలో జమీయతుల్ ఉలమా హింద్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ మహ్మద్ దిల్షాద్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ జమీయతుల్ ఉలమా మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జమీయతుల్ ఉలమా హింద్ మండల అధ్యక్షులుగా సయ్యద్ అబ్దుల్ కలాం ఉపాధ్యక్షులుగా షేక్ మొయినొద్దీన్ ముంతాజ్ ఆలం కార్యదర్శిగా మహ్మద్ జహంగీర్ (చోటు) సహాయ కార్యదర్శిగా సయ్యద్ అబ్దుల్ గఫూర్ కోశాధికారిగా మహ్మద్ సాదిక్ పాష కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ యాసీన్ మియా షేక్ గఫూర్ మహ్మద్ యాకూబ్ లాల్ మహ్మద్ సయ్యద్ అబ్దుల్లా మహ్మద్ అంకూస్ మహ్మద్ రఫిలు ఎన్నికయ్యారు.

# చాకలి ఐలమ్మ 40 వర్ధంతిని జరిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 10



గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రేడ్డి,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.ఈరోజు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకల్లో భాగంగా..ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించినా.. తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ ఈ సందర్భంగా ఈ సందర్భంగా జాటోత్ హమ్యా నాయక్ మాట్లాడుతూ. మహిళా ధీరత్వానికి ప్రతిక చాకలి ఐలమ్మ అనీ,తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక,భూమి కోసం,భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ రమేష్, టౌన్ జనరల్ సెక్రెటరీ సోడెపు శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు కుమారస్వామి, పాల్వంచ కోటి, వనజారాణి, యాదగిరి నరసయ్య, మహమ్మద్ రఫీ కమలాకర్ నగేష్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ గౌడ్,మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# ఆర్టీసీ ఎం.డి. సజ్జనార్ కి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల కృతజ్ఞతలు

సెప్టెంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని ఆగస్టు 21 ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ని కలిసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తెలుపగా వెంటనే స్పందించి బకాయిలన్నిటిని త్వరలో చెల్లిస్తామని తెలిపారు. వెంటనే ఒక సంవత్సరం లీవ్ ఎన్క్యాష్మెంటు డబ్బులు మార్చి 2024 వరకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బుధవారం 10.9.2025 సెప్టెంబర్ 2024 వరకు లీవ్, ఎన్ క్యాష్ మెంట్ డబ్బులు చెల్లించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తెలపగానే స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ కి వరంగల్ రీజియన్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు. అదేవిధంగా ఇంకా రావాల్సిన 2017 పే స్కేల్ అరియర్స్ మరియు గ్రాజిటీ, లీవెన్ క్యాష్మెంట్ డిఫరెంట్ డబ్బులు కూడా త్వరలో చెల్లిస్తారని ఆశిస్తున్నాము.వరంగల్లో బుధవారం జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలోపాల్గొన్న మనోహర్, ఏ.పీ. రావు, ఎం ఎస్ రావు, గుర్తురు వెంకన్న, విశ్వనాథం, ఎం.ఎస్. నర్సింద, రవీందర్, పబ్బుల వెంకన్న,, గూడెల్లి బిక్షపతి గార్లు కృతజ్ఞతలు తెలియజేశారు.




# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి

సెప్టెంబర్ 10 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శాయంపేటలోని ఐలమ్మ విగ్రహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన త్యాగాలు మనం ఎప్పటికీ మరచిపోలేం. యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో పాల్గొనాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు సురేందర్,కుమార్ యాదవ్ మరియు స్థానిక నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభా

సెప్టెంబర్ 10 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)



కాజీపేట రహమత్ నగర్ మేధా కాన్సెప్ట్ స్కూల్ కియో జపాన్ షోటాకాన్ కరాటి విద్యార్థులు హైదరాబాదులో జరిగిన ఇంటర్నేషనల్ టోర్నమెంట్లో బంగారు పతకాలు సాధించారు వీరిని మెదక్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్,వి.మధుకర్ రెడ్డి,కోచ్ సీనియర్ మాస్టర్,ఐ.రామ్మోహన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ ఛాంపియన్‌షిప్‌పోటీలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

సెప్టెంబర్ 10 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)



యునైటెడ్ వరంగల్ డిస్ట్రిక్ట్ అండర్ 15 బాలురు !! బాలికల చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పులి.రోహిత్ రాజన్, ఎన్.సహస్ర,ఎన్.చైత్ర బంగారు పతకాలు సాధించారు.వీరు రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ కు ఎంపికైనట్టు చెస్ మాస్టర్స్ పతారా. రామకృష్ణ,మాతంగి.ప్రవీణ్ తెలియజేశారు.వీరిని తల్లిదండ్రులు అభినందించారు.




# ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు

**కోడిమాల శ్రీనివాసరావు,**

**ఏ. బుజంధర్ రెడ్డి**



వరంగల్ క్రైం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైకాలజిస్ట్ ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత లక్ష్యం వైపు పయనిస్తూ కొన్ని అనివార్య కారణాలవల్ల లక్ష్యాన్ని సాధించలేనప్పుడు ఆత్మహత్యలే శరణ్యమని ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది చాలా దారుణం ఆత్మహత్యలు సమస్యకు ఎప్పుడు పరిష్కారం కాదని తనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు, ఇతరులకు హాని కలుగుతుందని అన్నారు. ఎవ్వరు ఆత్మహత్య చేసుకోవద్దని లక్ష్యం నెరవేర నప్పుడు ఎప్పుడూ ప్లాన్ "బి "సిద్ధంగా ఉండాలని ఇంకా ఎన్నో ప్రత్యామ్నాయ అవకాశాలు మనకు ఈ సమాజం అందిస్తుందని అన్నారు. జీవితంపై ఆశావాద దృక్పథంతో ముందుకు సాగాలని దీనికి కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్, ఆత్మీయుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత చాలా సున్నిత మనస్కులు ఉంటున్నారని చిన్న చిన్న సమస్యలను ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాడుతున్నారని అన్నారు. ప్రతి సంవత్సరము ఇండియాలో లక్షకు పైగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇందులో అధిక భాగం యువతే కావడం ఆందోళనకరమైన విషమని హెచ్చరించారు. విద్యార్థులను సంఘటితపరిచి ఆశావాద దృక్పథం పై అవగాహన కార్యక్రమాలు, జీవితం గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రముఖ మానసిక వేత్తలతో శిక్షణ ఇప్పించి తద్వారా వాలంటీర్లు తమ యొక్క మిత్రులకు, పెద్దలకు అందరికీ అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ అనిత అధ్యాపకురాలు దేశబోయిన స్వప్న డాక్టర్ శ్రీధర్, జి శ్రీనివాస్ వాలంటీర్లు చెయాంక్, సిద్ధు, చిరంజీవి, రాజ్ కుమార్, సాత్విక్, నీరజ్, దేవి శ్రీ ప్రసాద్ సాయి హర్షిత్, గణేష్, మన్విత, నవ్య, హర్ష, ప్రవళిక, స్రవంతి, సాత్విక తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ గా మంతుర్తి రాజయ్య

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా దామేర గ్రామానికి చెందిన మాంతుర్తి రాజయ్య ను ఎక గ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఎన్నికకు దామేర గ్రామస్తులు తోటి మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ సాల్వతో సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా మంతుర్తి రాజయ్య (డ్రైవర్ ) మాట్లాడుతూ నా ఎన్నిక పట్ల సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్. సుకినే సంతాజి కి గ్రామ నాయకులకు తోటి డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మార్కెట్ అభివృద్ధికోసం తోడ్పడుతానని ఈ సందర్భంగా అన్నారు..

## వ్యవసాయ మార్కెట్ కమిటీ భాధ్యతలు చేపట్టిన చైర్మన్ డైరెక్టర్లు

ప్రభాత వార్త ఎల్కతుర్తి..



మండల కేంద్రములో ఉన్న నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు బుధవారం రోజున ప్రమాణ స్వీకారం తో పాటు భాధ్యతలు చేపట్టి అనంతరం. చైర్మన్ డైరెక్టర్లు సమావేశం ఏర్పడి మార్కెట్ అభివృద్ధి కోసం మార్కెట్ కమిటీ చేర్మన్ సుఖినే సంతాజి ఏర్పాటు చేసిన ఆఫీస్ లో అన్నారు రాబోయే రోజుల్లో మార్కెట్ ను మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారన్నారు.ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల శ్రవాంతి (ముస్తాపూర్) డైరెక్టర్లు.అబ్బనవేని రాజయ్య కేశాపూర్. గోడిశాల రాజయ్య. (ఏల్కతుర్తి) .దాట్ల ప్రవీణ్ (పెంచికల్పేట్) బన్ను బాబురావు (సూరారం) మంతుర్తి రాజయ్య (దామెర) ఘన బోయిన కొమురయ్య (ముల్కనూర్). రామోజీ మొండయ్య (వంగర) జోడుముంతల కొమురయ్య (కొత్తకొండ). షేక్ హకీమ్ పాష (ముల్కనూర్). మాలోత్ జగన్ (ఎర్రబెల్లి). బండి సుధాకర్ (జిలుగుల).వీరే కాకుండా పీ ఎ ఎస్ జిల్లా మార్కెట్ అధికారి వ్యవసాయ సహాయ సంచాలకులతో పాటు . మండల ఏవో అధికారి మండ రాజ్ కుమార్ ఏఈ ఓ తిరుపతి. సదరు తో పాటు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..

## మండల మినీ టాక్సీ అసోసియేషన్ ఎన్నిక

భీమదేవుడపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

శ్రీ వీరభద్రమండల మినీ టాక్సీ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . బుధవారం రోజున ముల్కనూర్ ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో అసోసియేషన్ సభ్యులు ఎన్నికలు నిర్వహించగా మండల అధ్యక్షులుగా దొంతర బోయిన కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా చేరాల సుధాకర్ తో పాటు గౌరాధ్యక్షులుగా చెవుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా తూముల సంపత్ కోశాధికారిగా ఎండి అజయ్ పాషా తో పాటు పాలకకార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గలను మండల నాయకులు అభినందనలు తెలిపారు



## అక్రమ రవాణా ఇసుక ట్రాక్టర్ పట్టివేత

భీమదేవరపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు ముల్కనూర్ ఎస్సై రాజు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ముల్కనూర్ గ్రామానికి చెందిన వల్లపు శేఖర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. నాణ్యతలేని, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజు హెచ్చరించారు. ఎస్సై తో పాటు కానిస్టేబుల్ మోహన్, కలీం పాల్గొన్నారు

## నేటి తరానికి స్ఫూర్తి వీరనారి సాకలి ఐలమ్మ

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



నేటి తరానికి స్ఫూర్తి వీరనారి చిట్యాల అయిలమ్మ" అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ బి.సి.సెల్ ఆధ్వర్యంలో సంచాలకులు డాక్టర్ బి.సతీష్ అధ్యక్షతన, ఆడిటోరియం ప్రాంగణంలోన్, బీసీసెల్ కార్యాలయంలో నిర్వహించిన వీరనారి చిట్యాల అయిలమ్మ వర్ధంతి" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, విద్యార్థులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె ధైర్య సాహసాలను, పట్టుదలను కొనియాడారు. పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు, పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, బోటనీ విభాగ అధిపతి డాక్టర్ బి.లలిత కుమారి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, అధ్యాపకులు విద్యార్థినిలు, పాల్గొన్నారు.

## కేయూలో ఇంటర్ కాలేజీల టోర్నమెంట్ కబడ్డీ సెలక్షన్స్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజీల కబడ్డీ టోర్నమెంట్ సెలక్షన్ నిర్వహిస్తున్నట్టు, విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ డిగ్రీ, పి.జి. కాలేజీలు పాల్గొనవచ్చు అని, ఈ సెలక్షన్లు సెప్టెంబర్ 11, 12 తేదిలల్లో విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తారని తెలియచేస్తూ వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ఐలమ్మ 40వ వర్ధంతి

భీమదేవరపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



ముల్కనూర్ లో చాకలి ఐలమ్మ 4వ వర్ధంతి ఘనంగా రజక సంఘ నాయకులు నిర్వహించారు. బుధవారం రోజున తెలంగాణ స్తూపం వద్ద మండల రజక సంఘ నాయకులు గుడి కందుల తిరుపతి ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి జంపయ్య, గుడి కందుల వీరస్వామి, దున్నపోతుల కొమురయ్య, రామారావు రాజయ్య, రమేష్, రాజు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టండి

**తహసీల్దార్ కు వినతి ఇచ్చిన రైతు నాయకుడు కిషన్ రావు**

నడికూడ, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త :

రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఉమ్మడి జిల్లా రైతు సంక్షేమ సంఘం నాయకుడు వరికెల కిషన్ రావు నడి కూడా తాసిల్దార్ రాణి కి వినతి పత్రం ఇచ్చారు. ప్రస్తుతం యూరియా దొరకక మార్కెట్లో రైతు ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుత కాలంలో యూరియా అత్యవసరమని, యూరియా లేకపోతే పంటలకు ప్రతికూల వాతావరణం ఏర్పడుతుందని రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మార్వోకు ఇచ్చిన వినతిలో ఆయన పేర్కొన్నారు. కిషన్ రావు తో పాటు ఒకటి నరేష్ ఉన్నారు.



# ఉపాధ్యాయులే మార్గదర్శకులు

### - పాఠశాలల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే

### - ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్, డిఈఓ పింకేష్‌కుమార్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయులచేతిలో ఉంటుందన్నారు. విద్య ప్రమాణలను పెంచడంలో ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయుల చేతిలో ఉందన్నారు. వచ్చే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాకు మొదటిస్థానం వచ్చేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కష్టపడాలన్నారు. గుణాత్మక విద్య అందించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు అప్ డేట్ అవ్వాలన్నారు.

**- జీవితంలో ఉన్నతస్థానం గురువుకే..:** జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని ఆయన అన్నారు. అన్నిస్థాయిలో విద్యార్థులను గైడ్‌చేస్తూ వారి భవిష్యత్‌కి బంగారు బాటలు వేయాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంలో జిల్లా లోని అందరూ ఉపాధ్యాయులు కష్ట పడుతున్నారన్నారు. దేశ, రాష్ట్రస్థాయిలో జిల్లాకి వచ్చిన పేరును కాపాడుతూ ముమ్మందు మరిన్ని అంశాలలో జిల్లాను ముందంజ లో నిలబడేలా ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. వివిధ అంశాలలతో రూపొందించిన దిక్సూచి కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రి ప్రైమరీ స్కూల్ నుండి మొదలుకొని అన్నిస్థాయిల్లో విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేస్తుందన్నారు.

**- ఎన్ఎఎస్‌లో టాప్ 50లో జిల్లా..: అదనపుకలెక్టర్, డీఈఓ పింకేష్‌కుమార్**

ఎన్ఎఎస్‌లో కలెక్టర్ ప్రత్యేకదృష్టివల్ల టాప్50లో జిల్లాస్థానం సంపాదించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ డీఈవో పింకేష్‌కుమార్ తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు దిక్సూచి లాంటి కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం, అలాగే అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, ఏడి సత్యనారాయణ మూర్తి, జీసీడీఓ గౌసియాబేగం, ఏఎంఓ శ్రీనివాస్, ఆర్‌టీఏ సభ్యుడు అభిగౌడ్, మహాత్మా గాంధీ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయిఅధికారులు, వివిధ యూనియన్‌లకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు







## ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ బెన్ష లోమ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా అలాగే వివిధశాఖల అధికారులు, వివిద కులసంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివన్నారు. తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల జిల్లా అభివృద్ధి అధికారి నరసింహరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ జనగామ చైర్మన్ శివరాజ్ యాదవ్, చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు శ్వేత, జనగామ జిల్లా టౌన్ రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నర్సింహులు, నాయి బ్రాహ్మణ సంఘ కార్యదర్శి అవినాష్, బిసి సంఘం అధ్యక్షుడు వీరస్వామి, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాయమల్లేష్, దిశాకమిటీ సభ్యుడు శ్రీనివాస్, వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

తరిగొప్పుల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంతో పాటు అక్కరాజు పల్లి, మరియాపురం గ్రామపంచాయతీలలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిపిఓ స్వరూప రాణితో కలిసి బుధవారం తనిఖీ నిర్వహించారు. పారిశుద్ధం, తాగునీరు, ఆరోగ్య తదితర మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆలేటి దేవేందర్ రెడ్డి, ఎంపిఓ మాలతి, కార్యదర్శులు మహేందర్, రత్న తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

బచ్చన్నపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ రామానుజచారి హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మాత్రమే కూపనుల ద్వారా లబ్ధిదారులకు ఇసుకను తరలించుటకు అనుమతులు మాత్రమే ఉన్నాయని, ఒకవేళ ఎవరైనా ఇలాంటి అనుమతులు లేకుండా తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈరోజు ఇచ్చిన కోపంలో అదేరోజు తమకు ఇచ్చిన సమయం ప్రకారం లబ్ధిదారునికి చేరాలని వారన్నారు. ఎవరైనా ఇసుక యజమానులు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల దగ్గర నుండి అనుమతుల కూపన్ తీసుకొని ఇసుకపోయకుండా ఇబ్బందులకు గురిచేస్తే వారిపై తమకు ఫిర్యాదు చేయాలని అట్టివారిపై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేస్తామని హెచ్చరించారు.



## ఎంపీడీవోని కలిసిన కారోబార్లు

బచ్చన్నపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో మమతాబాయిని బుధవారం మండలంలోని ఆయాగ్రామాల కారోబార్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ ఉద్యోగులసంఘం రాష్ట్ర జేఏసీ మీడియా ఇంచార్జ్ తేలుకంటి మురళి ఆధ్వర్యంలో ఎంపీడీవో ను శాలువాతో సన్మానించారు. అనంతరం మండల సమస్యలపై ఆమెతో చర్చించారు. ముఖ్యంగా నాన్ మల్టీ పర్పస్ ఉద్యోగులను ఆన్లైన్ చేయకపోవడం మూలంగా వారికి వేతనాలు సకాలంలో అందడంలేదని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న ప్రతీ ఒక్కరిని ఆన్లైన్ చేయాలన్నారు. ప్రతీ ఒక్కరికి నెలనెల వేతనాలు అందించాలని కోరారు. వేతనాలు అందకపోవడంతో చాలా మంది విధులకు రావడం లేదని ఫలితంగా గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ ఈ విషయమై ఉన్నత అధికారులకు సమాచారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కాళ్ల ప్రబాకర్, జిల్లా నాయకులు బాబుగౌడ్ పాల్గొన్నారు.



## సాయుధపోరాట నిప్పుకనిక చాకలి ఐలమ్మ

బచ్చన్నపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

తెలంగాణ రైతంగ సాయుధ పోరాట నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. బుధవారం బచ్చన్నపేటలోని సిపిఎం కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరురాలు చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, దొరల పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాడిందన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు, పార్టీ నాయకులు బోదాసు సుధాకర్, కృష్ణ, రంగారావు ఐలయ్య, రామయ్య, కొమ్ము శిరీష, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరుగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు, దొర గాడి గుండెలపై సింహ స్వప్నమై, గర్జించిన విప్లవ మూర్తి. మహిళా చైతన్య స్ఫూర్తి. నిరంతరం మార్పు కోసం పని చేసి తెలంగాణ ప్రజలకు ఆదర్శమైన వ్యక్తి. ఒక ఉన్నతమైన ఆశయాల కోసం ఉద్యమిస్తున్నా ఎంతోమందికి ప్రేరణగా నిలిచిన వారు ఐలమ్మకి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నామ్మారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ,



ఎండీ ఫరీదా,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, కలకోట అనిల్, కలకోట అనిల్, బి లక్ష్మి కృగణిపాక విలియం కెరీ, దాసరి నరేష్, ఐటీపాముల వెంకన్న, ఎల్లయ్య వీరన్న, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో....**

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చాకలి ఐలమ్మ పోరాట పటిమా వేలాది మంది ప్రజలను కదిలించింది. బలహీన వర్గాలను వెట్టి చాకిరి నుంచి విముక్తి చేయుటకు ఎన్నో పోరాటాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్ల దేవోజు సదానందం ,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాయరాకుల సారంగం,వార్డు అధ్యక్షులు పేరమండ్ల రవి,ఐలోని శ్రీనివాస్,రజక సంఘం పట్టణ అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ,పార్టీ నాయకులు తడిగొప్పుల మల్లేష్,బగ్గి రాజు,క్రాంతి కుమార్,రనదీప్, దేవోజు హేమంత్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర కీలకం

**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర కీలకమని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా , నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసునగర్ లో కార్యకర్తలతో కలిసి సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ్ ముఖ్ ల ఆగడాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ ఓంకార్ నాయకత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దళాలు, ఆదివాసులతో ఏకమై ఉద్యమాన్ని ఉదృత



పరిచారన్నారు. అడవులపై ఆదివాసులకే హక్కులు ఉండాలని, సంపూర్ణమైన స్వయంపాలన అధికారాలు ఆదివాసులకు ఏర్పాటు చేయాలని ఆ సందర్భంగా నినదించారన్నారు . ఫారెస్ట్ అధికారులకు భూస్వాములకు వ్యతిరేకంగా కోయ ప్రజలను ఏకం చేయడంలో ఓంకార్ గారు చాలా కీలక భూమిక పోషించారు అన్నారు . ఆ స్ఫూర్తితో జరుగుతున్న ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాల్లో సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ వార్షికోత్సవాల్లో నేటి తరం పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు మోటం సురేష్ , బండారి లావణ్య ధర్మారం వెంకన్న పిట్టల సుశీల , కందికట్ల దేవమ్మ , గడ్డం నిర్మల , సర్వర్ బి , మాదాసి రజిత , జన్ను నీల , పల్లెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట వీరవనిత ఐలమ్మ

**నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి ముందుకు సాగాలని రజక సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షుడు నాగెల్లి మొగిలి. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక రజక సంఘం అధ్యక్షులు రాపాల లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొగిలి. కుమారస్వామి.లు మాట్లాడుతూ బహుజనులు అధికారంలోకి రావడమే చిట్యాల ఐలమ్మకిచ్చే ఘనమైన నివాళిని వారు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలు ఊదిన మహనీయురాలు చిట్యాల ఐలమ్మ అన్నారు. అనంతరం ఆ మహనుభావురాల చిత్రపటం ముందు ఘన



నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి గ్రామ కమిటీ కన్వీనర్ సామల దేవేందర్ మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తిని మహేష్ సిపిఎం పార్టీ మండల నాయకులు బుధగ సమ్మయ్య బూస సదయ్య రజక సంఘం మండల కమిటీ సభ్యులు గుమ్మడి వేణు కొత్తపల్లి అశోక్, నల్లబెల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి వైనాల రాజు, మండల గ్రామ రజక సంఘాల నాయకులు వైనాల సారమల్లు, వైనాల పెద్ద వీరస్వామి, పరికి సత్యం, మామిడి బుచ్చయ్య, వైనాల జంపయ్య, రాయరాకుల రమేష్, జక్కయ్య, మధు మామిళ్ళపల్లి రాజు, పరికి సత్యం, మామిడి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**-లెంకాలపల్లిలో....**

మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు బీసీ హక్కుల సాధన సమితి గ్రామ అధ్యక్షుడు మోటపోతుల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ. ఆనాడు నిజాంతో కుమ్మక్కైన దేశముఖులు. జాగీర్దారులు. జమీందారుల వెట్టిచాకిరి దోపిడీ అణిచివేతకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా వ్యతిరేకంగా నిర్విరామ ఉద్యమం చేసిన వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని వారు గుర్తు చేశారు ఆమె ఆశయ సాధన కోసం నేటి యువత నడుం బిగించే ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం నాయకులు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి వనంను సందర్శించిన యేసుపాదం

**నర్సంపేట ప్రభాతవార్త**

పట్టణంలోని శాంతి వనంలో రిసోర్స్ సెంటర్ యునైటెడ్ నేషన్స్ స్టేట్ కోఆర్డినేటర్ యేసు పాదం (నెల్లూరు)సందర్శించారు. యేసు పాదంని జాతీయ యూనేస్కో ఉపాధ్యక్షులు, వన ప్రేమి గోకా రామస్వామి శాలువాతో ఘనంగా సన్మానించారు. స్టేట్ కోఆర్డినేటర్ ధర్మపురి రాజగోవింద్,అడ్వైసర్ మెంబర్ అంకం చక్రపాణి పాల్గొన్నారు. శాంతి వనంలోని మొక్కలు, చెట్లను చూసి వారు ఎంతో మురిసిపోయారు. ఆయన మాట్లాడుచు జిల్లాకు ఒక్కరైనా శాంతి వనాలు ఏర్పాటు చేసి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేట్లు గా కృషి చేయాలని కోరారు.

## నర్సంపేట వార్త

# రేపు ఆర్టీసి డేను పాటిద్దాం

**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



నర్సంపేట డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సేవ్ఆర్టిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు గూర్చి విద్యుత్ బస్సుల సవరణ గూర్చి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరపత్రాలు కార్మికులకు పంపిణీ చేశారు. నర్సంపేట్ డిపో సెక్రెటరీ ఒరుగంటి కొమ్మాలు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు ఆర్టీసీలను పరిరక్షి ంచాలని కరపత్రాలు పంచారు. కె ఆర్ కె రెడ్డి, సాంబయ్య, శివుడు, శ్రీలత, సరిత రమణ, రాణి, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్‌నగర్‌లో ఘనంగా ముదిరాజ్‌ల పెద్దమ్మతల్లి బోనాలు

**ఖానాపురం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో ముదిరాజ్‌ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ లు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్ద మనుషులు మొద్దు సాంబయ్య, కుంట నరేష్, బొట్టు పెద్ద మనుషులు జినుకల సారంగం, బయ్య వెంకన్న, సొసైటీ అధ్యక్షులు యాట కుమారస్వామి, ముదిరాజ్, పులి రవి, తోట రాజు, గడ్డం అశోక్, చెకలపల్లి యాకాంబరం, కుక్కల శ్రీకాంత్, కుంట శ్రీను, మొద్దు సతీష్, లక్క ప్రవీణ్, రెడ్డి స్వామి, రవి, సార సంబయ్య, పోలు నారాయణ, జినుకల సురేష్, జినుకల శ్రీను, జినుకల సంపత్ సభ్యులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను మరువలేము

**దుగ్గొండి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోలేమని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజసాహెబ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుధవారం రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో మహత్తర ఘట్టమన్నారు. నైజం రజాకార్ల దేశ్‌ముఖ్‌ల ఆగడాలకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలలో దొడ్డి కొమురయ్యతో అమలయ్యాయన్నారు. అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ నెల 12న తొర్రూరులో జరిగే రాష్ట్ర సదస్సుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, నాయకులు, బత్తిని కుమారస్వామి, బుడిమె సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

**ఘనంగా చాకలి ఐలమ్మ**

**40వ వర్ధంతి వేడుకలు**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ సంఘం

# ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఏ వై ఎస్ రాష్ట్ర నాయకుడు**

**పుల్ల మల్లయ్య.**



చిట్యాల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

అంబేద్కర్ సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గ్రామ, గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 30 వరకు అంబేద్కర్ సంఘం ఆవిర్భావ దినోత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. కుల మతాలకతీతంగా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల ప్రజలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ఆవిర్భావ దినోత్సవాలను జరుపుకోవాలని అన్నారు. సంఘం ఏర్పడి 49 ఏళ్ల అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 1976 సెప్టెంబర్ 21న జీవీ రాజు గారిచే రిజిస్ట్రేషన్ చేయబడినట్లు చెప్పారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా సిహెచ్ అవిలయ్య, నాగరాజులు రాష్ట్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సాంస్కృతిక కార్యదర్శి , ముఖ్య సలహాదారు సరికొమ్ముల రాజేందర్, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి

**నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే**

**ఆదర్శ నియోజకవర్గంగా**

**తీర్చిదిద్దుతా**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

**సత్యనారాయణ రావు**

**రేగొండ, గోరుకొత్తపల్లి**

**మండలాలలో పలు అభివృద్ధి**

**పనులకు శంకుస్థాపన**



రేగొండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

అంతర్గత రోడ్లు, గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మొత్తం రూ.14 కోట్ల 75 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్ పూర్ లో సుల్తాన్ పూర్ గ్రామం నుండి కొత్తపల్లి వయా వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట గ్రామం వరకు సీఆర్ఆర్ నిధులు రూ.450 లక్షలు, ఐటీడీఏ నిధులు రూ.275 లక్షలతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామంలో ఊరకుంట మత్తడి నుండి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు రూ.30 లక్షలు, గూడెపల్లి గ్రామంలో గూడెపల్లి నుండి పొనగండ్ల వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.160 లక్షలు, కొడవటంచ గ్రామంలో రూ.29 లక్షలతో కొత్తగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు రూ.4.95 లక్షలతో శంకుస్థాపన చేశారు. కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో మైదాకులపల్లి నుండి బుగులోనిజాతర వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.150 లక్షలు, సూరవాడ నుండి ఎరుకలివారికుంట వరకు వయా శ్మశానవాటిక రోడ్డు నిర్మాణ పనులు రూ.30 లక్షలు, సుల్తాన్ పూర్ తాటివనం నుండి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.50 లక్షలు, కొత్తపల్లిగోరి లో కొమ్మాల చెరువు నుండి వాగు వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.20 లక్షలు, పప్పుల రవి పొలం నుండి రావుల బాపురావు పొలం వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.40 లక్షలు, నిజాంపల్లి గ్రామంలో గూడ పైడి ఇంటి నుంచి ఒడెల అశోక్ పొలం వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.40 లక్షలు, చిన్నకోడెపాక లో బండి మల్లయ్య ఇంటి నుంచి మాటు వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో సీఎం నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈరోజు నాణ్యతతో పాటు సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, గుత్తేదారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తూ, ప్రతి గ్రామంలో సమగ్రాభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కొడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, తాసిల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, నాయకులు ఎర్రబెల్లి రవీందర్ రావు, పుల్లూరి బాబు రావు, పున్నం రవి, సురం వీరేందర్, పొన్నగంటి వీరబ్రహ్మం, పట్టెం శంకర్, మటిక సంతోష్, ఎండి సాబీర్, గద్దం వెంకటస్వామి, పాత పెల్లి సంతోష్, వావిలాల రమేష్, చిగురు మామిడి కుమారస్వామి, సూదన బోయిన ఓం ప్రకాష్, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, బండి మల్లయ్య, చిరంజీవి తది

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కొమురమ్మను పరామర్శించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిల్ మారుతి

రేగొండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



అందరూ ఉన్న అనాధగా మారిన కొమరమ్మను జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పరామర్శించారు. అయ్యో అవ్వ.. అందరూ ఉన్న అనాధగా మారావా అనే వార్త వార్తాపత్రికతో ప్రచురితం కావడంతో వార్తను చూసిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి గోరికొత్తపల్లి మండలం బాలయ్య పల్లి గ్రామంలోని కొమురమ్మ ఇంటికి వెళ్లి పరామర్శించారు. కొమురమ్మ దుస్థితిని చూసి బాధపడ్డారు. వెంటనే కొమరమ్మ దుర్వాసన వెదజల్లుతుండడంతో ఆ ఇంట్లో నుండి బయటకు తీసుకువచ్చి స్నానం చేయించారు. కొత్త బట్టలు వేయించారు. ఇంటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఆమెకు నేనున్నాననే భరోసా కల్పించారు. గుండెబోయిన కొమురమ్మ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పురుగుల మందు తాగి యువకుడు మృతి

మహాముత్తారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన కావటి దేవేందర్(33) మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో గడ్డి మందు త్రాగగా కుటుంబ సభ్యులు భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చేర్పించగా, ట్రీట్మెంట్ పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు పోలీస్ లు తెలిపారు. మృతుని భార్య కావటి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ డి.రాజయ్య తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కాటారం మండలం పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. కాటారం మండలం చిదినేపల్లి గ్రామంలో మంతెన రాములు (టీడీపీ రాములు)దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. దేవరాంపల్లి గ్రామంలో తూర్పాటి రమేష్ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. రేగులగూడెం గ్రామంలో చిగురు బాలమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారివెంట జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, పూర వెంకటేశ్వరరావు, ఉప్పు సంతోష, జక్కు శ్రావణ్, కొండపర్తి రమేష్(రవి), మానేం రాజబాపు, మేడిగడ్డ దుర్గారావు, అత్కూరి బాలరాజు, మంతెన మహేష్ , జాగిరి మహేష్, తూటి మనోహర్, కొండపర్తి మురారి, జిమ్మిడా వంశీ, తూర్పాటి మధు, తూర్పటి శంకర్, తుర్పాటి సారయ్య, మంతెన రమేష్ లడ్డు అక్క పాక వెంకటేష్, బుగ్గారపు రాజేందర్, ఎల కిష్టయ్య, మంతెన రాజు, మంతెన వేణు, మంతెన టోని, మంతెన వెంకటరాజ్, మంతెన రమేష్, మంతెన చంద్రశేఖర్, మంతెన శ్రీను, పొట్టి మంతెన, దుర్గయ్య, కోర్లల వెంకటేష్, అంతర్గాం సారంగం, అంతర్గాం రమేష్, పొట్ట సంతు, కోర్లల వెంకట్, అక్కపాక శ్రీనివాస్, అంబాల రాజు తదితరులు ఉన్నారు.



# నిజాం దేశ్‌ముఖ్‌లను గడగడలాడించిన వీరవనిత చాకలి ఐలమ్మ

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):** ఎర్రజెండా పట్టి నిజాం దేశ్‌ముఖ్‌లను గడగడలాడించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు సుంకరి వీరయ్య అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో సీతారాంనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ 1945లో ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రసభ కార్యకర్తలు ఐలమ్మ పండించిన ధాన్యాన్ని ఎత్తుకెళ్లాలని చూసిన



వారిని పాలకుర్తి వీధుల్లో తరిమికొట్టిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి వైఖరిని తిప్పికొట్టాలని అన్నారు. ఆమె పోరాటం నేటి తరానికి ఆదర్శం అన్నారు. విరోచిత పోరాటాల్లో గడీల పాలనకు స్వస్తి చెప్పి దొరలను, భూస్వాములను పెత్తందారులను నిజాం పాలనలోని రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పట్టణంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పథకాలు అమలయ్యేంత వరకు పోరాటాలు, తిరుగుబాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలడుగు భాస్కర్, ఎం.వి రమణ, రాజమౌళి, మోహన్; రావుల రాజు, యాకయ్య, నాగన్న, వెంకన్న, భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సిఐటియులో చేరిన అంగన్వాడి టీచర్లు

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):**



సిఐటియులో బుధవారం అంగన్వాడి టీచర్ సులోచన ఆధ్వర్యంలో వివిధ సంఘాల నుండి పెద్దఎత్తున చేరారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్.వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌ల సమక్షంలో చేరిన అంగన్వాడి టీచర్‌లకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టుపెట్టి కార్మికుల పొట్టను కొడుతున్నారన్నారు. 29చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాశారన్నారు. పీఎంశ్రీ విద్య, నూతన విద్యావిధానం పేరుతో అంగన్వాడి సెంటర్లను మూసివేస్తుందని వీటికి వ్యతిరేకంగా అంగన్వాడిలు ఐక్యంగా పోరాడాలన్నారు. సిఐటియులో చేరిన వారిలో దారా సుజాత, రోజా, హేమ, విజయ, లలిత, వనజ, కనకమహాలక్ష్మి, రాంబాయి, రేణుక, శ్రీలక్ష్మిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, దుండి వీరన్న, శ్రీనివాస్, మల్లయ్య, దారా స్నేహబిందు, వీరలక్ష్మి, మల్లికాంబ, సలీమ తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదులకు మేలు చేస్తున్న మోడీ ప్రభుత్వం

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):**



సామ్రాజ్యవాదులకు, దేశీయ టెక్స్‌టైల్స్ యాజమానులకు మేలు చేస్తూ మోడీ ప్రభుత్వం భారతదేశ పత్తిరైతులను నట్టేట ముంచుతుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్నచంద్రన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్, జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు విమర్శించారు. బుధవారం సంయుక్త కిసాన్‌మోర్చ, ఎస్‌కేయం ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 19న దేశ పత్తిరైతులను నట్టేట ముంచుతూ విదేశీ భవాల జాతి కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. పత్తిరైతులకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగించే విధంగా విదేశీ పత్తి దిగుమతులపై గతం నుండి కొనసాగుతూ వస్తున్న 11శాతం సుంకాలను ఎత్తివేయడం దారుణమన్నారు. దీని మూలంగా దేశంలో పత్తిసాగు చేసే 60లక్షల కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వెంటనే ఎత్తివేసిన సుంకాలను అమల్లో పెట్టలన్నారు. ఈ కార్యక్రమంలో బండారు ఐలయ్య, గునిగంటి రాజన్న, కట్టన్న, యశోధ, యాకుబు, సక్రు, లింగన్న, అచ్చన్న, వెంకన్న, జలంధర్, ప్రభాకర్, వెంకన్న, మురళి, భగవాన్, వెంకన్న, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం అక్రమ రవాణాదారుని అరెస్ట్

**మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):**



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలోని గార్ల మండలం ముల్కనూరు శివారులో నాటుసారాయి తయారికి బెల్లం, పటికను రవాణా చేస్తున్న కిష్టాపురం గ్రామానికి చెందిన భూక్య కుమార్‌ను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. అతని నుండి బెల్లం రవాణా చేస్తున్న ఆటో, 600కిలోల బెల్లం, 50కేజీల పటికను స్వాధీనం చేసుకొని ఐదు లీటర్ల నాటుసారాయి సీజ్ చేసి భూక్య కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై అశోక్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ మధు, రవి, వెంకటనర్సయ్య, భవానిలు పాల్గొన్నారు.

## పందిపంపుల వాగుపై నాలుగుకోట్లతో బ్రిడ్జి మంజూరు

**బయ్యారం,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):** మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో కోయగూడెం-కాచినపల్లి గ్రామాల మధ్య పందిపంపుల వాగు దాటడానికి ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు అనేకసార్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య తీవ్రతను గ్రహించిన ఎమ్మెల్యే నాలుగు కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు లింకు రోడ్లను కలుపుతూ ఇల్లందు నియోజకవర్గంకు మండలంలోని ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ ప్రధాన రహదారి సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## భూస్వాముల దురాగతాలను ఎదురించిన వీరవనిత చాకలి ఐలమ్మ

**గార్ల,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):**



రజాకార్లను తరిమికొట్టి భూ స్వాముల దురాగతాలను ఎదురించిన బహుజన ధీరవనిత చాకలి ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. ఈ సభలో అంబటి వీరస్వామి, లోకేశ్వరరావు, ఎస్.కె మౌలానా, కె.రామకృష్ణ, వీరభద్రం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**-సిపిఐ ఆధ్వర్యంలో..**

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా నిలబడి పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. దొరల పెత్తనానికి ఎదురు తిరిగి విజయం సాధించిందన్నారు. భూమి కోసం, భుక్తికోసం, విముక్తి కోసం సాగిన వ పోరులో మమేకమైందన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న, దాదేమియా, భరత్, శ్రీకాంత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):**



వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం బస్తీ దవాఖాన సిగ్నల్‌కాలనీ సబ్‌సెంటర్, ఇందిరాకాలనీ యుపిహెచ్‌సిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే రక్తపూతలు తీయించుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా పాటిజివ్ వచ్చినట్లైతే వెంటనే చికిత్స అందించాలన్నారు. బస్తీ దవాఖానకు వచ్చిన ప్రజలకు బిపి, షుగర్ పరీక్షలు కూడా నిర్వహించాలని వారికి నెలనెల మందులు అందజేయాలన్నారు. ఈ సీజన్‌లో వచ్చే వ్యాదులకు అన్ని రకాల మందులు జిల్లా స్టోర్‌లో ఉన్నాయని, మందులు స్టాక్‌లేనియెడల వెంటనే సెంట్రల్ డ్రగ్‌స్టోర్స్ నుండి తెప్పించుకోవాలని జిల్లా ఫార్మసిస్ట్ కొరడం జరిగిందన్నారు. అలాగే జ్వరం, తలనొప్పి, జలుబు ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేయాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

## బయ్యారంలో యదేచ్ఛగా మట్టి తొలకాలు

**బయ్యారం,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):**



బయ్యారం మండలకేంద్రంలో అక్రమ మట్టి తొలకాలు జరిపే కొంతమంది తమ పలుకుపడితో ఎటువంటి మట్టి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం మండలంలోని చర్లపల్లి శివారు ఫారెస్ట్ గెస్ట్‌హౌస్ ప్రక్కన సరిహద్దు ప్రాంతంలో జేసిబి సహాయంతో మట్టిని త్రవ్వుతు ట్రాక్టర్ల ద్వారా మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న గృహనిర్మాణ వినియోగదారులకు అమ్ముకుంటూ సొమ్ముచేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై మండల తహశీల్దారు నాగరాజును వివరణ కోరగా ఇప్పటి వరకు మట్టి తొలకాలకు ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా మట్టి తొలకాలకు పాల్పడితే జేసిబి, ట్రాక్టర్లను సీజ్‌చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

### -ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతాప్రతాప్

**మరిపెడ,సెప్టెంబర్10,(ప్రభాతవార్త):**



సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతాప్రతాప్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీకేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో సంఘం వార్షిక సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన లతాప్రతాప్ మాట్లాడుతూ మహిళలు గ్రూపు లీడర్‌లాగా ఉంటూ అనేక రంగాల్లో ముందంజలో ఉండాలని, నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సభలో అనాధ పిల్లలు, అనాధ వృద్ధుల గురించి సంవత్సరం ఆడిట్స్ చర్చించడం జరిగింది. ఉమెన్ కోఆర్డినేటర్ గోపు జ్యోతి, సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహా కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర, కవిత, నీల, వరలక్ష్మి, ఉష, సమ్మక్క, కేధార, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి....

తొర్రూరు సెప్టెంబర్ 10 (ప్రభాతవా

భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు వీరనారి చిత్రపటానికి పూల



మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆ నాటి పరిస్థితుల్లో దేశ్ముఖ్ ను ఎదిరించి భూమి నాది, పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని తెలిపారు. కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశ్ముఖ్, జాగిర్దారులను ఎదురించి ప్రజా పోరాటాలకు స్పూర్తిగా నిలిచారని కొనియాడారు.తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు.సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమ స్పూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకట చారి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల సోమయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, భాస్కర్ రెడ్డి,అలువాల సోమయ్య, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్,గూడెల్లి రామచంద్రయ్య, వెలుగు మల్లేశ్వరి, హేమంత్ నాయక్, రమేష్ నాయక్, కె.అనిత,మంగళపల్లి యాకయ్య, జలగం వెంకన్న, సల్ల చంటి, యశోద, సుమలత, సునీత, కుంభం మహేష్,వినోద, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ సాధనకు బీసీలు సిద్ధం కావాలి

తొర్రూరు సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్ల 42 శాతం సాధన కోసం బీసీలు రాజకీయ లడాయిలకు సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు నోటితో మద్దతు తెలుపుతూ నొసటితో వెక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుంద న్నారు.పార్లమెంట్లో చట్టం చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూనుకోవాలని, ప్రతిపక్షంలో ఉన్న ఇండియా కూటమి రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేయాలని అన్నారు.రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ నాయకులు కేంద్రానికి కనీసం వినతిపత్రం కూడా ఇవ్వలేదని, వారి కుట్రను బీసీలు అర్థం చేసుకున్నారన్నారు.రాజకీయ పార్టీలన్నీ బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చి గవర్నర్,రాష్ట్రపతుల వద్దకు వెళ్లి బిల్లుకు ఆమోదం తెలిపేలా కృషి చేయాలని కోరారు. 9 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడు,60 శాతం జనాభా ఉన్న కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు.దసరా పండగ లోపు బీసీ రిజర్వేషన్ అమలు చేయకుంటే త్వరలో భువనగిరిలో లక్షల మంది బీసీల తో కలిసి బహిరంగ సభ నిర్వహించి సత్తా చాటుతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైరి రవికృష్ణ, కేయూ ప్రొఫెసర్ సంగిని మల్లేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## చెల్లని ఓటు వేసిన ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలి

తొర్రూరు సెప్టెంబర్ 10 (ప్రభాతవా

మన దేశంలో మంగళవారం జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో చెల్లని ఓటు వేసిన 15 మంది ఎంపీల పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేసి అనర్హులుగా



ప్రకటించాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లోని ప్రజా సమస్యలపై పార్లమెంటులో విశేషంగా చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలంటే జాతీయ అంతర్జాతీయ విషయాలపై ఎంపీలకు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాంటిది తమ ప్రాథమిక హక్కు అయిన ఓటు వేయడంలో ఎన్నో ఏళ్లుగా అనుభవం ఉన్న ఎంపీలే చెల్లని ఓటు వేయడం క్షమించరానిదని దుయ్యబట్టారు. సరైన ఓటు వేసి కనీస అవగాహన లేకుండా చెల్లని ఓటు వేసిన 15 మంది ఎంపీలు పార్లమెంట్లో ఉండే అర్హత లేకుండా వారి సభ్యత్వానికి రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## భూపోరాట వీరనారి చాకలి ఐలమ్మ

నెల్లికుదురు,సెప్టెంబర్ 10,(ప్రభాతవార్త

పెత్తందార్లకు వ్యతిరేఖంగా భూపోరాటానికి నాంది పలికిన తొలి



తెలంగాణ ఉద్యమరారుని చాకలి ఐలమ్మ అని రజకసంఘం మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ ఎచ్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్,రజకసంఘం నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,వరిపెల్లి పూర్ణచందర్,వరిపెల్లి మల్లయ్య,వరిపెల్లి వెంకటేష్, వరిపెల్లి పూర్ణచందర్,మహేష్,మురళీ,రాజశేఖర్,వరిపెల్లి లక్ష్మయ్య. యాకయ్య,కందగట్ల ఈశ్వర్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ప్రజా పోరాటాలు నిర్వహించాలి

మరిపెడ,సెప్టెంబర్10,(ప్రభాతవార్త:

దీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలని మరిపెడ సిపిఎం పార్టీ కార్యదర్శి గుండగాని మధుసూదన్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదప్రజలకు అండగా నిలుస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నడుం బిగించిందన్నారు. ఐలమ్మ పండించిన పంటను దోచుకోవడానికి చూసిన దేశ్ముఖ్ గుండాలను ఎదురించి విజయబావుట ఎగురవేశారన్నారు. ఐలమ్మ పోరాట పటిమ గ్రామాల్లో చైతన్యాన్ని రగిల్చిందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బిజెపి మతోన్మాద విధానాలను రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాణాల రాజన్న, రాజశేఖర్, హరీష్, రమేష్, బిక్షం, లాలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## పొలం బాటతో విద్యుత్ యంత్రాంగం

ఇనుగుర్తి సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త

రైతులు నాట్లు వేసి వున్న ప్రస్తుత ముమ్మర దశలో పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సిబ్బంది రైతులను పంట పొలాల్లోనే కలిసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు మండలంలోని మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో పొలం బాట కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య హాజరై మాట్లాడుతూ రైతులు



ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు పోయినపుడు సంబంధిత సిబ్బందికి సమాచారం అందిస్తే సరిచేస్తారని కానీ తమకు తాముగా వేసుకొనే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడవద్దని మోటారు కు ఐరన్ బాక్స్ స్థానంలో ఫైబర్ బాక్స్ అమర్చుకోవాలని వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని ఇళ్లల్లో బట్టలు ఆరవేసుకునేందుకు జీఐ వైరు ఉపయోగించరాదని సూచించారు గ్రామంలోని రైతులకు ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా కృషి చేస్తానని ఈ వర్షాకాలంలో చెట్టు విరిగి లైన్ల మీద పడటం లేదా లైన్ తెగి కిందపడిపోయినప్పుడు వెంటనే రైతులు లైన్మెన్ లేదా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అలాకాని సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఉపయోగించుకోవాలని కోరారు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సెక్షన్ లో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ రైతులకు అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ బి శ్రీను,ఎల్ ఎం యశ్వంత్,ఎ యల్ యం వేణు రైతులు మరియు ఇతర విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం

ఇనుగుర్తి సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దుబ్బాక రాజు గౌడ్ అనారోగ్యం తో మృతి చెందగా గౌడ కౌండిన్య సంక్షేమ సంఘ సభ్యుల సహకారంతో రూ.27వేలు జమ చేసి రాజు కుమారులకు బుధవారం అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్,కోశాధికారి వేముల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గద్దం శ్రీకాంత్,పాల సంపత్,సంయుక్త కార్యదర్శులు గండి సతీష్,గద్దం సునీల్,దుబ్బాక రఘు,దుబ్బాక రాజు తదితరులు పాల్గొన్నారు

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి చాకలి ఐలమ్మ

నెల్లికుదురు,సెప్టెంబర్ 10,(ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ 40 వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటం మొట్టమొదటిసారి 1940 44 మధ్యకాలంలో విష్ణూర దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి అన్యాయంగా ఆక్రమించుకున్న భూములపై ఎదిరించి తమ హక్కులను కాపాడుకునేందుకు ఐలమ్మ పోరాటం మరువలేనిది ఆమె వ్యక్తిగత జీవనశైలి కాకుండా బడుగు బలహీన వర్గాల వెట్టిచాకిరి నిర్మూలన కోసం సామాజిక న్యాయం కోసం జరిగిన తొలి భూ పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో బండ వెంకన్న జస్వంత్ ఆదర్శ్ రాజేష్ సాయి ఉమేష్ తరుణ్ విగ్నేష్ రాకేష్ విజయ్ దీపక్ గౌతమ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు






## మచ్చర్ల పాఠశాలను సందర్శించిన ఎమ్మీఓ

## 'వార్త' కథనానికి స్పందన

*గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల ప్రభుత్వ పాఠశాలను ఎమ్మీఓ రవికుమార్ బుధవారం సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో తరగతిగదుల పక్కనే సైడ్ డ్రెయిన్ కట్టి ఉన్న పరిస్థితిపై బుధవారం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన 'స్కూల్ కాంపౌండ్‌లో సైడ్‌డ్రెయిన్!' అనే కథనానికి స్పందించిన ఎమ్మీఓ అదేరోజు ఉదయం మచ్చర్ల పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. పాఠశాల కాంపౌండ్‌లోనే చిన్న పిల్లలు చదువుకునే ప్రాథమిక పాఠశాల తరగతి గదుల పక్కనే నిర్మించి ఉన్న సైడ్‌డ్రెయిన్ ద్వారా మురికి నీరు ప్రవహిస్తున్న క్రమంలో పిల్లలకు అది అనారోగ్యకరంగా పరిణమించే పరిస్థితి ఉన్నందున దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది, పంచాయతి కార్యదర్శితో ఎమ్మీఓ మాట్లాడారు. అనంతరం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ సైడ్ డ్రెయిన్ నిర్మాణ సమయంలో అప్పటికే నిర్మించి ఉన్న కాంపౌండ్ వాల్‌కు నష్టం వాటిల్లకుండా అప్పటి గ్రామసభ తీర్మానం మేరకు కాంపౌండ్ వాల్ లోపలికి డ్రెయిన్ నిర్మించారని గ్రామపంచాయతి కార్యదర్శి రమేష్ తెలిపినట్లు చెప్పారు. ఈమేరకు పాఠశాల ప్రాంగణంలో సైడ్‌డ్రెయిన్ ఉండవద్దని, పాత కాంపౌండ్‌వాల్‌ను కూల్చి వేసి సైడ్‌డ్రెయిన్ రోడ్డు వైపు ఉండేవిధంగా దాని లోపలి అంచుకు ప్రహరిగోడ నిర్మించాలని వారిని కోరడం జరిగిందన్నారు. కాగా దీనిపై గ్రామసభ నిర్వహించి డ్రెయిన్‌కు అవతలి పక్క కాంపౌండ్‌వాల్ పునర్నిర్మాణానికి తీర్మానం చేసి ఎంపిడిఓకు సమర్పిస్తామని చెప్పారని, అంతవరకు పూర్తిస్థాయిలో ప్రతినిత్యం శానిటేషన్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మీఓ తెలిపారు. ఆయన వెంట హెచ్‌ఎం మంగీలాల్, చంద ఉన్నారు.



# ఐలమ్మ స్ఫూర్తితో రాజ్యంలో వాటాకై పోరాడాలి

## రచయిత్రి దాసోజు లలి

*సెప్టెంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ శ్రామిక కులాలు తెలంగాణ కోసం పోరాడినారు, కానీ అధికారంలో వాటా అడగలేదని నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడారు, కానీ నిధుల్లో, వనరుల్లో, భూమిలో బహుజనుల వాటా అడగలేదని విద్యార్థులు, మహిళలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాజ్యంలో వాటాకై పోరాటం చేయాలని సహజ రచయిత్రి దాసోజు లలిత పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వార్డ్ క్లాసెస్ (ఓబిసి) ఉపాధ్యక్షురాలు డాక్టర్ టి. విజయలక్ష్మి ్మ అధ్యక్షతన హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్ లో జరిగిన మహిళా చైతన్య సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కల్వకుంట్ల కవిత లాంటి వారు 10 ఏండ్లు అధికారం అనుభవించి సామాజిక న్యాయం జరగలేదని, సామాజిక తెలంగాణ ఏర్పడలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. సబ్బండ కులాలు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో బి.సి లకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. రాత్రికి రాత్రే ఇ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బి.సి విద్యావంతులకు అన్యాయం చేస్తున్న స్థితిని గమనించి పోరాటం చేయాలని అన్నారు. ధిక్కార స్వరం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళా బిల్లులో బి.సి వాటా కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణంతో బి.సి కుల వృత్తులు నాశనమై బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని, రెక్కల కష్టం మీద బతుకులేదుస్తున్న బి.సి ల బతుకులు బాగుపడాలంటే రాజ్యములో వాటా కోసం యుద్ధం చేయాలని అన్నారు. ఎదిగిన మహిళలు బహుజన విలాసాలను వీడి రాజ్యాధికారం కోసం చర్చలు చేయాలని, ఆధిపత్య పాలకుల ప్రలోభాలకు లొంగి జీవించినంత కాలం విముక్తి సాధ్యం కాదని అన్నారు. విద్యార్థినులు, మహిళలు చట్టసభల్లోకి చేరిన నాడే సమసమాజ ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిట్ ప్రొఫెసర్ రమాదేవి మాట్లాడుతూ ఆనాటి కాలంలో చాకలి ఐలమ్మ తిరగబడిన తెగువ స్ఫూర్తితో నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో యుద్ధం చేయాలని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా రాజ్యాధికారం చేపట్టాలని, రాజ్యాధికార యుద్ధంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓబిసి అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థి లోకం పాలకవర్గాల కుట్రలను తెలుసుకోవాలని, ఇ డబ్ల్యు ఎస్ ద్వారా ఎదుగుతున్న బి.సి లకు జరుగుతున్న నష్టాన్ని ఎదురించాలంటే రాజ్యాధికారమే లక్ష ్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్, నాయకులు వేణుమాదవ్, ఎం ఎన్ మూర్తి, సరిత, పద్మజాదేవి, నాయిని సరస్వతి, మోనిక, భవాని, మేదరి సంఘం రాష్ట్ర నాయకులు దీకొండ సరిత, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర నాయకురాలు సామనపల్లి లక్ష్మీ ్మ, కార్పొరేటర్లు రావుల కోమల, చీకటి శారద, బైరి లక్ష్మీ ్మ, ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, న్యాయవాదులు కన్నా పద్మ, శ్రీలత, వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతి కుమార్, శంకరాచారి, గొల్లపల్లి వీరస్వామి, గడ్డం కేశవమూర్తి, కొలిపాక దేవిక, చిలువేరి రమ్య, ధనలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలలో ఐలమ్మ వర్ధంతి

*గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ ఆనాటి పెత్తందార్లు, దొరలు, భూస్వాములను ఎదిరించి భూపోరాటానికి నాంది పలికిన ఐలమ్మ ధైర్యశాలిగా, వీర వనితగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌సింగ్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



## జిల్లా సైన్స్ సెమినార్‌లో పెనుగొండ విద్యార్థిని ప్రతిభ

*కేసముద్రం సెప్టెంబర్ 10 ప్రభాతవా*

మ్తండలంలోని పెనుగొండ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని గుగులోత్ లత జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో తన ప్రతిభను ప్రదర్శించి రెండవ



స్థానంలో నిలిచింది. ఖ్క్వాంటం కంప్యూటింగ్ యుగం ప్రారంభంఅవకాశాలు సవాళ్లుఖ అనే అంశంపై మహబూబాబాద్ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న లత ద్వితీయ స్థానాన్ని సాధించింది. ఇదే కార్యక్ర మంలో మరో విద్యార్థిని యాస్మిన్ సుల్తానా పాల్గొని ప్రతిభ చూపింది. ఈ మేరకు హెచ్‌ఎం కె. యాదగిరి, ఇంచార్జి హెచ్‌ఎం అంజయ్యతో పాటు ఉపాధ్యాయులు లతను అ భినందించారు. ఇదిలా ఉండగా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఉపన్యాస పోటీలో చిట్యాల రమ్య ద్వితీయ బహుమతిని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు నుండి అందుకోగా ఈమెను కూడా హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కేసముద్రంలో చాకలి అయిలమ్మ వర్ధంతి

*కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవా*

రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ (చాకలి) వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తి నేని పాపారావు, మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధాలు, ఎర్రజెండా చేతబట్టి, పోరాడిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని, ఆ పోరాట స్ఫూర్తిని తీసుకొని పాలకవర్గాలు చేస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, కావటి నర్సయ్య, నీరుటి జలంధర్, అల్లుగొండ సావిత్ర, సోమవరపు ఎల్లయ్య, ముద్ర కోళ సారయ్య, నాయక్, కావటి యాకయ్య పాల్గొన్నారు.

## ఘనంగా రజక సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

*తుంగతుర్తి. సెప్టెంబర్ 10. ప్రభాతవా*

భూమి కోసం బుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన బహుజన బతుకమ్మ తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటు సంఘం అధ్యక్షులు పూసపల్లి శ్రీనివాస్ అన్నారు . బుధవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపనతో ముందుకు సాగాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఎంజెపి బాలికల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపనతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం గణపురం మండలం, గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల హాజరు, పాఠ్యాంశాలపై అవగాహన, సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నిర్వహణను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులతో మమేకమై ఎలా ఉన్నారు, బాగా చదువుతున్నారా, ఉదయం ఏమి తిన్నారు, ఆహారం బావుంటుందా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఆటలు ఆడుతున్నారా అంటూ ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థుల విద్య, భోజన, పాఠశాల వాతావరణం, బోధన విధానాలను కలెక్టర్ సమీక్షి ంచారు. విద్యార్థుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రహరి నిర్మాణం, డ్యుయల్ డెస్క్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలని ఆయన ప్రోత్స హించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరచు గదులను పరిశీలించారు. వంట సామాన్లు భద్రపరచుకు ఇనుప కేజ్ ఏర్పాటు చేయడం బావుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఎస్ ఓ స్వప్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాల మంజూరు

**- బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని, ప్రాధాన్యరంగాలకి ఈ ఆర్థిక సంవత్స రంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి బ్యాంక్ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో బ్యాంక్ మేనేజర్లు, వివిధ బ్యాంక్ కంట్రోలర్లతో కలిసి బ్యాంక్ రుణాల వివరాలు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై సమీక్ష నిర్వహిస్తూ డీసీసీ-డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలెక్టర్ రిజ్వాన్ బాషా సమావేశంలో పాల్గొని, బ్యాంకుల ద్వారా ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహిళా సంఘాలకు మరింత రుణాలును అలాగే ముద్ర, గృహ, పీఎం స్వనిది రుణాలను ఇవ్వాలని సూచించారు. మున్సి పాలిటీ లెవల్ లో మేళాలను నిర్వహించి వీధి వ్యాపారులకు వారి జీవనోపాధికై ఆర్థిక భరోసాని అందించాలన్నారు. పీఎం కుసుం, ఇందిరా మహిళా శక్తి వంటి పథకాల అమలులో బ్యాంకులు సహకరించాలని ఆదేశించారు. జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ 2025-26 ప్రకారం మొత్తం లక్ష్యం రూ.5432.14 కోట్లు కాగా, జూన్ 2025తో ముగిసిన త్రైమాసికంలో రూ.1206.88 కోట్లు సాధించనట్లు తెలిపారు. పంట రుణాలకింద రూ.398.18 కోట్లు, మహిళా సంఘాలకు రూ.107.41 కోట్ల రుణాలు, వ్యవసాయ రుణాలు మొత్తం రూ.757.63కోట్లు, ప్రాధాన్య రంగ రుణాలు రూ.897.83 కోట్లు, అప్రాధాన్యత రంగానికి రూ.309 .05కోట్లు మంజూరయ్యారన్నారు. బ్యాంక్‌ల పరిధిలో ఎన్ఎఫ్‌బీఎస్ పథకం మీద విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లా లో చేపట్టే వివిధ సామజిక కార్యక్రమాలల్లో బ్యాంక్ అధికారులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో వసంత, ఎల్డీఎం మూర్తి, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్‌సాయి, నాబార్డ్ ఏజీఎం రవి, డీపీఓ అంబికా సోనీతోపాటు వివిధ బ్యాంకుల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీపై సమీక్ష సమావేశం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



జిల్లాలో యూరియా పంపిణీపై బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స ల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లతో కలసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 25వేల 800వందల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని రానున్న రోజుల్లో యూరియా సమాచారం క్షేత్రస్థాయిలో ముందస్తుగా రైతులకు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యూరియా పంపిణీ కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటి వరకు స్వచ్ఛభారత్ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలని శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీసీఈవో పురుషోత్తం, డిఆర్డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిపివో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీవెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# విముక్తి ఉద్యమాల దివిటి ఐలమ్మ

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 10 ప్రభాతవార్త :



భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. యూనివర్సి టీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తండు నాగయ్య అధ్యక్షతన జరిగిన బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ వెట్టి చాకిరిని నిరాకరిస్తూ తాను పండించిన పంటను రక్షించుకోవడానికి నాటి పాలకుర్తి దేశ్ ముక్ విస్నూరి రామచంద్రారెడ్డిని రజాకర్లను ఎదిరించిన తీరు ఐలమ్మని వీర వనితగా నిలబెట్టటమే కాదు ఆమె చేసిన పోరాటం భూమిలేని పేదలకి భూమిని పంచే పోరాటాలకు నాంది పలికిందన్నారు. భూమి నాది పంట నాది దోచుకెళ్లటానికి దొరఎవ్వడు అని దేశ్‌ముక్ లకి రజాకర్లకి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడిన తీరు నేటి తరం మహిళలకు ఆదర్శమని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సునీత, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఐఈఈఈ డేటాబేస్‌పై శిక్షణ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 10 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఐఈఈఈ డేటాబేస్‌పై శిక్షణ కార్యక్రమం కేయూ సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో, ప్రముఖ అంతర్జాతీయ సాంకేతిక సంస్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ ఐఈఈఈ వారి డేటాబేస్ ఉపయోగంపై శిక్షణ కార్యక్రమం గణిత విభాగం సెమినార్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా, కేంద్ర గ్రంథాలయ మెంబర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ బి. రాధికా రాణి మాట్లాడుతూ డిజిటల్ శిక్షణ పరిశోధకులు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఐఈఈఈ వారి వెబ్‌సైట్‌లో ఉన్న దాదాపు ఆరుమిలియన్ల శాస్త్రీయ పత్రాలు, జర్నల్స్, కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్ లాంటి విలువైన సమాచారం పరిశోధన అవసరాలకు అనుగుణంగా లభ్యమవుతుందని వివరించారు. ప్రత్యేకంగా ఐఈఈఈ శిక్షకుడు శ్రీనివాస్ ఈ విషయాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. కేయూ వెబ్‌సైట్‌లో ఓఎన్ఓఎస్ డేటాబేస్"ను ఎలా యాక్సెస్ చేయాలో కూడా డా. బి. రాధికా రాణి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల నుండి పలు ప్రముఖులు హాజరయ్యారు. వారిలో ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య జే. కృష్ణవేణి, డాక్టర్ కే. భిక్షాలు, డాక్టర్ ఆర్. భారవిశర్మ, డాక్టర్ ఎల్. పి. రాజ్‌కుమార్, డాక్టర్ సుమలత, డాక్టర్ రాధిక, డాక్టర్ షాయదా, డాక్టర్ ఇజాక్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# కేయూలో గిరిజన విద్యార్థుల తీజ్ ఉత్సవాలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



కేయూలో గిరిజన విద్యార్థులు భక్తి శ్రద్ధలతోటి తొమ్మిదిరోజులు నిష్టతో చేసుకునే ప్రకృతి పండుగ బంజారాతీజ్. బంజారాలలో పెళ్లికాని యువతులు తన భవిష్యత్తు బాగుండాలని తొమ్మిది రోజులు గోధుమలను నానబెట్టి పూజ చేయడం జరుగుతుంది. ఈ నవరాత్రులు ఎంతో ఘనంగా సంగీత వాయిద్యాలతో పండుగ వాతావరణాన్ని చేసుకుని చివరి రోజున తీజ్ బుట్టలను దగ్గర ఉన్న చెరువులలో నిమర్జనం చేసి ప్రకృతిని ఎంతో ప్రేమతో ఆరాధిస్తారు. లంబాడి మేధావులు జాతి ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని తీజ్ ముగింపు ఉత్స వాలను విజయవంతం చేయాలని గిరిజన విద్యార్థి నేతలు తిరుపతి నాయక్ కోరారు.

## సఖి సెంటర్ సేవలను సద్వినియోగపరుచుకోవాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



సఖి సెంటర్ సేవలను ప్రతి మహిళ సద్వినియోగపరుచుకోవాలని సఖి సైకో సోషల్ కౌన్సిలర్ నూర్జహాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మదర్ తెరిసా మహిళా సమాఖ్య కార్యాలయం తో పాటు రేలకుంట గ్రామంలో బుధవారం సఖి సెంటర్ సేవలపై మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ మహిళ శిశు దివ్యాంగుల తోపాటు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఈ సఖి సెంటర్ లు నిర్వహించబడతాయని అన్నారు. సఖి సెంటర్ ద్వారా మహిళలకు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళలు బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్ సహాయము న్యాయ సహాయము వైద్యశాలము తాత్కాలిక వసతి వంటి సేవలను 24 గంటలు అందుబాటులో ఉంటూ ఉచితంగా అందిస్తామని వారు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితిలో బయటకు రాలేని మహిళలకు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రిస్క్యూ చేయడం జరుగుతుందని వారికి అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కుల చట్టాల గురించి ముఖ్యంగా గృహహింస చట్టం బాల్య వివాహాల నిరోధక చట్టం పోస్కో చట్టం సీనియర్ సిటిజన్స్ చట్టం. అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్లు 100,181,1098,14567 కాల్ చేసి సత్వర రక్షణ పొందే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు డి పి ఎం దాసు. స్థానిక ఏపిఎం సుధాకర్. సారయ్య రాజు కేసు వర్కర్ స్వప్న పాలకమండలి అధ్యక్ష కార్యదర్శులు. తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న హైదరాబాద్ వాసులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామిని హైదరాబాద్ వాస్తవ్యులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్న హైదరాబాద్ పట్టణానికిచెందిన సంపంగి (గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ( సంపంగి టైగర్స్ టీం) కు చెందిన 40 మంది దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసిల్లుతున్న నల్లబెల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం పట్ల దర్శించుకోవాలని ఆసక్తి కలిగి ఇక్కడికి రావడం జరిగిందని వారు తెలిపారు. కంపెనీకి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ దేవాలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. వీరి వెంట ఆలయ ధర్మకర్తల్లో ఒకరైన తాటిపెల్లి సుదర్శన్ తదితరులు ఉన్నారు. అనంతరం దేవాలయ పూజారి పెండోట మురళి మోహనా చారి అభిషేకాలు నిర్వహించడంతోపాటు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ విశిష్టత పరిసర గ్రామాలకే కాక జిల్లాలు రాష్ట్రాలు కండంతరాలకు తెలియడం పట్ల పలువురు భక్తులు ఆనందం చేశారు.



# లంబాడి జాక్ కన్వీనర్‌గా డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్ ఎన్నిక

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

లంబాడి జాక్ కన్వీనర్‌గా డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్‌ను నర్సంపేట మండల కేంద్రము లోని వివిధ మండలల నుండి 100మంది సభ్యుల సమక్షంలో మెజారిటీ తీర్మానం మేరకు ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని దాదాపుగా 360 తండాలను తిరిగి దండ కమిటీలు మండలాలలో మండల కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు మొత్తం 20 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకోవడం జరిగింది కులాల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సోయం బాబురావు లంబాడీలు బంజారా లు ఎస్టీలు కారు అని వీరిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేయాలి వేసినారు మేము రాజ్యాంగబద్ధంగానే ఎస్టి హోదా కలిగి ఉన్నాము మేము వలసవాదులం కాము మేము ఈ దేశంలో మూలవాసులు మాత్రమే అని చెప్పారు. ఈ సమావేశంలో లంబాడి జాయింట్ యాక్షన్



కమిటీ కో కన్వీనర్ భానుతు లక్ష్మణ్ నాయక్ అజ్మీర శంకర్ నాయక్ తేజావత్ వాసు నాయక్ అమృత భద్రయ్య నాయక్ భూక్య జగన్ నాయక్ జాటోత్ రవి చిన్న గూగుల్ బాలు నాయక్ బాలకృష్ణ సమ్ము నాయక్ వీర సింగ్ తిరుపతి నాయక్ జాటోతి తిరుపతి నాయక్ లక్ష్మణ్ నాయక్, భీమ్లా నాయక్ ముఖ్య వెంకన్న గూగుల్ కిషన్ నాయక్ ముఖ్య రాజేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. 40వ వర్ధంతిని పురస్కరించుకొని రజక సంఘం కుల పెద్ద చాపర్తి రాజు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెపు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బర్ల యాకయ్య, మర్రి రమేష్, మర్రి మధుకర్, జల్లి కులపెద్ద సంఘం బాధ్యుడు గాంధీ, బొంత శ్రీను, చీనూరి వెంకటనర్సు, ఆరెల్లి మల్లయ్య, ఆరెల్లి కుమారస్వామి, పెలెపల్లి యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

**-ఉప్పరపల్లిలో....**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పరికి మధుకర్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటి సభ్యులు ఎనుగుతల రమేష్, కుక్కల రాజు, బోయిని నాగరాజు, గుళ్లపల్లి స్వామి, కుక్కల రాజు, పెరుమాండ్ల మల్లారెడ్డి, గుళ్లపెల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పారిశ్రామికత పట్ల సద్వినియోగం చేసుకోవాలి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మహిళలలో వ్యాపార సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికతపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాపార విస్తరణకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ర్యాంప్, డీఆర్డీఓ, పరిశ్రమల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాపార నైపుణ్య అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తల భాగస్వామ్యం పెరగడం ద్వారా ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. స్వయం సహాయక మహిళలు తయారు చేయు వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ అవకాశాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ర్యాంపు, బూటు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు సద్వినియోగం చేసుకుని మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు. మహిళలకు వ్యాపార ప్రణాళికలు, డిజిటల్ మార్కెటింగ్, ఆర్థిక వనరుల వినియోగం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తారని స్పష్టం చేశారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాంపు కార్యక్రమంలో ఎంపికైన వారికి రుణాలు తీసుకొని వ్యాపారల నిర్వహణకు అవకాశం కల్పిస్తారని తెలిపారు రుణాలు పొందుటకు ఏమైనా సమస్యలు ఉంటే ర్యాంపును సంప్రదించాలని ఆయన సూచించారు. డిఆర్డీఓ బాలకృష్ణ, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, వీ హబ్ డైరెక్టర్ జావిద్, అసోసియేట్ డైరెక్టర్ ఊహా తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ రాము....

**25ఎకరాల్లో ఆధునిక వ్యవసాయం కౌలుకు తీసుకొని సాగు చేస్తున్న యువరైతు**

**ఆదర్శవంతంగా నిలుస్తున్న గిరిజన యువకుడు**

**పత్తి గింజలు నాటే యంత్రం తయారీ**

**ముందు స్ప్రే చేసేందుకు యంత్రం తయారుకి సిద్ధం**

రేగొండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

ఆ యువకుడికి గుంట భూమి లేదు.. చదువు అంతకన్నా లేదు.. అయినా పెద్దగా ఆలోచనలు మొదలుపెట్టాడు. చుట్టూ వ్యవసాయం చేసే రైతులను చూశాడు. నేను కూడా వ్యవసాయం చేయాలి అని అనుకున్నాడు. సొంత భూమి గుంట కూడా లేకపోయినా తన ఉండే పల్లె చుట్టూ ఉన్న 25 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. యంత్రాల సాయంతో ఆధునిక వ్యవసాయం చేస్తూ శభాష్ రాము అనిపించుకుంటున్నాడు ఆ యువకుడు. వివరాల్లోకి వెళితే గోరి కొత్తపల్లి మండలం చెంచుపల్లి గ్రామానికి చెందిన జెల్ల రాము అనే వ్యక్తి చిన్నచిన్న వ్యవసాయ పనులకు వెళ్లేవాడు. వివాహం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతుండడంతో ఎలా బతకాలని ఆలోచించాడు. తన పల్లె చుట్టూ ఉన్న వ్యవసాయ భూముల్లో ఉన్న రైతులను ఆదర్శంగా తీసుకొని వ్యవసాయం చేయాలనుకున్నాడు. అనుకున్నదే తడువుగా తనకు సొంత భూమి లేకున్నా కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవాడు. వ్యవసాయంలో కూడా ఎద్దులను వాడకుండా ఆధునిక వ్యవసాయం చేయడం మొదలుపెట్టాడు. గుంటుకు నడిపే మిషన్లు, భూమిని చదును చేసే మిషన్లు ను కొనుగోలు చేశాడు. పత్తి విత్తనాలు నాటితే కూలీల సంఖ్య ఎక్కువ అవుతుందని పెట్టుబడి ఎక్కువ అవుతుందని ఒక ఆలోచన చేశాడు. తన దగ్గర ఉన్న యంత్రాలను చూసి పత్తి విత్తనాలు నాటే యంత్రాన్ని తనే సొంతగా తయారు చేసుకున్నాడు. ఈ ఏడాది 25 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని ఆధునిక వ్యవసాయం చేస్తున్నాడు. 10 ఎకరాలలో వరి, 15 ఎకరాలలో పత్తి సాగు చేస్తూ శభాష్ రాము అనిపించుకుంటున్నాడు. తన దగ్గర ఉన్న మిషన్లతో తన పంట పొలాల్లోనే కాకుండా వేరే రైతుల దగ్గరికి కూలి పనికి కూడా వెళుతుంటాడు. తెల్లవారి లేచినప్పటి నుండి సాయంత్రం వరకు మొక్కవోని దీక్షతో పనిచేస్తూ గడుపుతుంటాడు. రాము ఇప్పుడు అందరికీ ఆదర్శవంత రైతు అయిపోయాడు. ఆ పల్లెలో అందరూ నిరక్షరాస్యులైన రామును చూసి సోషల్ గా బ్రతకాలని నేర్చుకున్నామని చెప్పున్నారు. పురుగుల మందు స్ప్రే చేసే యంత్రం తయారీకి సిద్ధంరాము ప్రస్తుతం మరో ఆలోచన మొదలు పెట్టాడు. పురుగుల మందు స్ప్రే చేసే యంత్రాన్ని తయారు చేస్తున్నాడు. తన దగ్గర ఉన్న ఇనుప సామాను, అక్కరకు రాని టాటా ఏసీ వాహనానికి సంబంధించిన కొన్ని వస్తువులను ఉపయోగించి యంత్రం తయారు చేస్తున్నాడు. పత్తిలో, పొలంలో, మిరప పంటలో ఈ యంత్రంతో పురుగుల మందు స్ప్రే చేసే విధంగా తయారు చేస్తున్నానని రాము తెలిపాడు. తనను ఆర్థికంగా పూర్తి ఇస్తే పత్తి విత్తనాలు నాటే యంత్రం, పురుగుల మందు స్ప్రే చేసే యంత్రాలను తయారు చేస్తానని తెలిపాడు. అధికారులు, నేతలు స్పందించి రామును ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.

